విశాలాంధ్ర కృష్ణా జిల్లా

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత

మంత్రి జోగి రమేష్

మాట్లాడుతున్న మంత్రి జోగి రమేష్

విశాలాంధ్ర-మచిలీపట్నం: ప్రజాప్రతినిధులు అధికారుల దృష్టికి తెచ్చిన ప్రజాసమస్యలపై అధికారులు స్పందించాలని రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ కోరారు. జిల్లాపరిషత్ సర్వసభ్య సమావేశం జిల్లాపరిషత్ ఛైర్మన్ ఉప్పాల హారిక అధ్యక్షతన శుక్రవారం జిల్లాపరిషత్ కన్వెన్షన్ హాల్‌లో జరిగింది. సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ ప్రజలకు జవాబుదారీతనంతో సంక్షేమ, అభివృద్ధి, సుపరిపాలనపై ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు. ప్రతి సచివాలయ పరిధిలో గుర్తించిన అభివృద్ధి పనులకు రూ.20లక్షల వరకు వ్యయం చేసే విధంగా ముఖ్యమంత్రి ఆదేశాలిచ్చినందుకు అభినందనలు తెలిపారు. అధికారులతో కలసి పని చేస్తేనే ప్రజలకు చేరువ అవుతామన్నారు. ఇరు జిల్లాల కలెక్టర్లు చక్కని పనితీరుతో ముందుకు వెళుతున్నారని అభినందించారు. జడ్పీ ఛైర్మన్ ప్రారంభ ఉపన్యాసం చేస్తూ రైతులు, విద్యార్థులు, మహిళలు, శిశువుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తూ ప్రజాప్రతినిధులు, అధికారుల సహకారంతో జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలపై సమావేశంలో చర్చించడం జరుగుతుందన్నారు. అభివృద్ధి వికేంద్రీకరణ ద్వారా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందడానికి సమాన అవకాశాలు కలిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. పూర్వపు కృష్ణాజిల్లాలో జడ్పీ, ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఉత్తీర్ణతా శాతం పెంచటానికి జడ్పీ 4 శాతం కంటింజెన్స్ నిధుల నుండి ఉచితంగా సుమారు 30వేల మంది విద్యార్థులకు స్టడీ మెటీరియల్ సరఫరాకు సమావేశం తీర్మానించింది. గత ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం నాడు జడ్పీటీసీ సభ్యులను కొంతమంది హెచ్ఎంలు ఆహ్వానించనందున జడ్పీటీసీలను ఆహ్వానించేలా విద్యాశాఖ రివైజ్డ్ ఉత్తర్వులు జారీ చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేశారు. జడ్పీ ఛైర్మన్‌ను జిల్లా స్థాయి ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్‌గా, జడ్పీటీసీలను మండల స్థాయిలో ఆసుపత్రుల అభివృద్ధి కమిటీలో భాగస్వాములుగా చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు. తొలుత వ్యవసాయం అంశంపై జరిగిన చర్చలో ప్రస్తుత ఖరీఫ్‌లో ధాన్యం కొనుగోలుకు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని పలువురు సభ్యులు కోరారు. పెనమలూరు ఎమ్మెల్యే కొలుసు పార్థసారధి ప్రభుత్వం ప్రతి ఆర్‌బికెలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేస్తూ రైతులు నష్టపోకుండా మద్దతుధరను అందిస్తుందన్నారు. అయితే ధాన్యం విక్రయించిన రైతులకు చెల్లింపులు ఆలస్యం కాకుండా చూడాలని కోరారు. ఆర్‌బికెల ద్వారా ధాన్యానికి మద్దతు ధరను ప్రభుత్వం అందిస్తున్నందున కొంత మంది మేము కూడా మద్దతుధరకే రైతుల నుండి ధాన్యం కొంటామని చెబుతున్నారని, అట్టి వారికి అనుమతి ఇస్తారా అని ప్రశ్నించారు. ఈ అంశం వ్యవసాయ కమీషనర్‌తో మాట్లాడతామని కృష్ణా కలెక్టర్ రంజిత్‌బాషా చెప్పారు. ప్రస్తుత ఖరీఫ్‌లో ధాన్యం కొనుగోలుకు కొత్త రూల్స్ పెట్టారని, నిబంధనల మేరకు తేమ శాతం ఉండేలా తద్వారా మద్దతు ధర పొందడంలో రైతులు ఇబ్బంది పడకుండా చూడాలని సభ్యులు కోరగా గ్రామ సభలు నిర్వహించి నిబంధనలు వివరించి విస్తృతంగా అవగాహన కల్పిస్తామని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు చెప్పారు. సమావేశంలో కెడిసిసి బ్యాంకు ఛైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, జడ్పీ వైస్‌ఛైర్‌పర్సన్ గరికపాటి శ్రీదేవి, నందిగామ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహనరావు, ఎమ్మెల్యే కొలుసు పార్థసారధి, పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్, ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు, కృష్ణాజిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా, ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు, కృష్ణాజిల్లా జాయింట్ కలెక్టర్ మహేష్‌కుమార్ రావిరాల, కృష్ణాజిల్లా డీఆర్వో ఎం.వెంకటేశ్వర్లు, ఏలూరు జిల్లా డిపివో నిమ్మగడ్డ బాలాజీ, ఎమ్మెల్సీ ఎం.డి.రుహుల్లా, ఎమ్మెల్యేలు, జడ్పీటీసీలు, మూడు జిల్లాల అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఫ్లెక్సీలు తొలగించండి

టీడీపీ కృష్ణాజిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు

విశాలాంధ్ర-అవనిగడ్డ : మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల ముందు అధికార పార్టీ ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలు, బ్యానర్లను తక్షణమే తొలగించాలని తెలుగుదేశం పార్టీ కృష్ణాజిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. అధికార పార్టీ పండుగలను, కార్యక్రమాలను పురస్కరించుకుని ప్రభుత్వ కార్యాలయాల ముందు బ్యానర్లు పెట్టినప్పటికీ కార్యక్రమాలు ముగిసిన తర్వాత వాటిని తొలగించాల్సిన అవసరం ఉందని అన్నారు. మండల ప్రజలు నిత్యం తిరిగే తహసీల్దార్ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయం, సబ్ ట్రెజరీ కార్యాలయం, ఆర్ డబ్ల్యు ఎస్ మరియు విద్యా శాఖ కార్యాలయంతో పాటు పలు కార్యాలయాలు ఉండగా, కార్యాలయాల ఆవరణలోకి వెళ్లే దారిలో ఇరువైపులా వైసీపీ ఫ్లెక్సీ బ్యానర్లను ఏర్పాటుచేసినప్పటికీ కనీసం తహసీల్దార్ కార్యాలయం వారు కానీ, పంచాయతీ కార్యాలయం వారు కానీ పట్టించుకోవడం లేదని వాపోయారు. ప్రతిపక్ష పార్టీ నేతలు ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలను మాత్రం వెంటనే తొలగించాలని అధికారులు ఒత్తిడి చేయడం చూస్తే, అధికార పార్టీ నేతల అహంకారం వలన అధికారులు ఎంతగా భయపడిపోతున్నారో అర్థం అవుతుందన్నారు. ఇప్పటికైనా అధికారులు నిద్ర మేల్కొని ప్రభుత్వ కార్యాలయాల ముందు అధికార పార్టీ నేతలు ఏర్పాటుచేసిన ఫ్లెక్సీ బ్యానర్లను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నేతలు యాసం చిట్టిబాబు, బండే రాఘవ, ఘంటసాల రాజ మోహనరావు, అడపా శ్రీను, బర్మా శ్రీను, చెన్ను గాంధీ, గరికిపాటి హరిబాబు, రేపల్లె అంకినీడు తదితరులు పాల్గొన్నారు.

పవన్ కల్యాణ్‌కి భద్రత కల్పించాలి: జనసేన

విశాలాంధ్ర-గన్నవరం : జనసేన సేన పార్టీ అధ్యక్షులు పవన్ కల్యాణ్ ముప్పు ఏర్పడితే రాష్ట్రం భగ్గుమంటుందని జిల్లా కార్యదర్శి గంధం గోవర్ధనరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శుక్రవారం గన్నవరం నియోజక వర్గ కార్యాలయంలో జనసేన పార్టీ విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవన్ కల్యాణ్ ఇంటి దగ్గర గుర్తు తెలియని వాహనాలు, వ్యక్తులు తిరుగుతున్నారని వార్తలు వచ్చాయి. పవన్‌కు జెట్ కేటగిరి భద్రత కలిపించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా సంయుక్త కార్యదర్శి చిమాట రవి వర్మ మాట్లాడుతూ గతనెల 15వ తేదీన విశాఖపట్నంలోఘటన,30న మంగళగిరి పార్టీ ఆఫీసులో జరిగినసమావేశం తరువాత రాష్ట్ర ప్రభుత్వం పవన్ కల్యాణ్‌పై వ్యక్తిగత విమర్శలు చేయటం సరికాదని అన్నారు. ఆయనకు ఏమైనా ముప్పు ఏర్పడితే రాష్ట్ర ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించవల్సి ఉంటుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బండి రెడ్డి రవి, కాటూరి శ్రీనివాసరావు గన్నవరం మండల అధ్యక్షులు పచ్చిపాల లక్ష్మణరావు, విజయవాడ రూరల్ మండలం అధ్యక్షులు పొదిలి దుర్గారావు,బాపులపాడు మండల అధ్యక్షులు వద్దే నాగేశ్వరవు,ఉంగుటూరు మండల అధ్యక్షులు భవన్ భాస్కరవు, పడుపులేటి చంద్,కోట వెంకట దుర్గారావు, మండల కార్యదర్శి సంధ్య, స్వాతి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఉమామహేశ్వరరావు సేవలు మరువలేనివి

విశాలాంధ్ర- మచిలీపట్నం టౌన్ : మండల పరిధి చిన్నాపురం లో సిపిఐ ఎంఎల్ రైతు కూలీ సంఘం నాయకులు కొప్పినేని ఉమామహేశ్వరరావు పార్థివ దేహానికి శుక్రవారం సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి లింగం ఫిలిప్ పూల మాలవేసి విప్లవ జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొక్కినేని ఉమామహేశ్వరరావు 63 సంవత్సరాల వయసులో గుండెపోటుతో మరణించటం చాలా బాధాకరం అని ఆయన అన్నారు. కమ్యూనిస్టు ఉద్యమానికి, ప్రజాసంఘాల ఉద్యమానికి, మరిముఖ్యంగా రైతు కూలీ సంఘం పార్టీకి తీరని లోటనే చెప్పాలన్నారు. వారికి ఇద్దరు కుమారులు భార్య ఉన్నారని , ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామన్నారు. ఉమామహేశ్వరరావు గుండెపోటుతో అకాల మరణం చెందటం బాధాకరమైన సంఘటన మనందరిని దిగ్భ్రాంతి గురి చేసిందని, మనమంతా ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలి ఫిలిప్ పిలుపునిచ్చారు.

నిడుమోలు జాతీయ రహదారిపై వ్యాన్‌లో మంటలు

పొగలు జిమ్ముతున్న వ్యాను

విశాలాంధ్ర-కూచిపూడి : విజయవాడ నుంచి మచిలీపట్నం వెళుతున్న వ్యాన్ లో పొగలు రావడంతో ప్రయాణికులు తీవ్ర భయాందోళన గురయ్యారు. ఈ సంఘటన గురువారం రాత్రి మొవ్వ మండలం నిడుమోలు ప్రధాన రహదారిపై సంభవించగా. ప్రత్యక్ష సాక్షులు కథనం ప్రకారం పామర్రు వైపు నుంచి మచిలీపట్నం వైపు జనాలతో ఏపీ 16 టీవీ 7940 నెంబర్ గల వ్యాను ప్రయాణికులతో వెళుతోంది. సాంకేతిక లోపం కారణాల వలన నిడుమోలు గ్రామం వచ్చేటప్పటికి దాంట్లో నుంచి పొగలు రావడంతో ఆందోళన పడ్డారు. దానిని పక్కకి ఆపి గ్రామస్తుల సహాయ సహకారాలతో నీరు తెచ్చి అదుపు చేయడంతో జనాలు ఊపిరి పీల్చుకున్నారు. ఈ సంఘటనలో ఆ వాహనం పాక్షికంగా దెబ్బతిన్నట్లు గ్రామస్తులు తెలిపారు.

ఫార్మేటివ్ అసెస్మెంట్-1 పరీక్షల్లో ఎలిమెంటరీ స్కూల్ విద్యార్థుల ఇబ్బందులు

పరీక్షలు రాస్తున్న ఎలిమెంటరీ విద్యార్థులు

విశాలాంధ్ర-కూచిపూడి : విద్యాశాఖ ఆధ్వర్యంలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న అసెస్మెంట్ వన్ పరీక్షలు శుక్రవారంతో ముగిశాయి. ఒకటి నుంచి 8వ తరగతి వరకు గల విద్యార్థులకు నిర్వహించిన క్లాస్ రూమ్ బేస్ అసెస్మెంట్-1 పరీక్షలలో ఓఎంఆర్ షీట్‌లో గుర్తించడానికి ఎలిమెంటరీ స్థాయి పిల్లలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఒకటి నుంచి ఐదవ తరగతి వరకు గల విద్యార్థులు ఓఎంఆర్ షీట్ లో ఆన్సర్లు నమోదు చేయడానికి పడరాని పాట్లు పడ్డారు. తొలిసారిగా ఈ షీట్లలో గుర్తించటానికి అలవాటు లేని ఆ పిల్లలు భయపడ్డారు. కాగా గతంలో దసరా పండగలకు ముందుగానే మూడు నెలల పరీక్షలు పూర్తయ్యాయి. ఈసారి పాఠశాలలు ప్రారంభించిన నాలుగు నెలల తర్వాత మొదటి స్లిప్ టెస్ట్ పరీక్షలను నిర్వహించడం గమనార్హం.

బాధిత కుటుంబాలకు టీడీపీ నాయకుల పరామర్శ

జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యుడు పరిశుద్ధ రాజును పరామర్శిస్తున్న దేశం నాయకులు

విశాలాంధ్ర-కూచిపూడి :మండల కేంద్రమైన మొవ్వలో గత నెలలో తన మాతృమూర్తిని కోల్పోయిన లైఫ్ గివెర్స్ వ్యవస్థాపకులు, కృష్ణాజిల్లా పరిషత్ కో-ఆప్షన్ సభ్యులు వేమూరి పరిశుద్ధ రాజును కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు నన్నపనేని వీరేంద్ర బృందం శుక్రవారం పరామర్శించారు. అదేవిధంగా సోదరుడని కోల్పోయిన తెలుగుదేశం నేత, ఫోటోగ్రాఫర్ పోతార్లంక రాముని సైతం పరామర్శించి ఓదార్పు కార్యక్రమం నిర్వహించారు. ఈ రెండు కార్యక్రమాలలో ఆయనతో పాటు మండల పార్టీ మాజీ అధ్యక్షుడు పోతుల నాగదేవ చంద్రహాస్, కృష్ణాజిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షుడు పెదపూడి ఆనంద్, మాజీ ఎంపీటీసీ అయ్యంకి జయరాజు, నాయకులు వీరంకి తులసీదాస్, మురారి శివయ్య, బొల్లా నాగబాబు, మురారి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

బేతవోలు హైస్కూల్‌కు రూ.3లక్షల వేదిక బహూకరణ

విశాలాంధ్ర - గుడివాడ : స్థానిక బేతవోలు ఉన్నత పాఠశాలలో బూరగడ్డ లక్ష్మీసరోజినీ జ్ఞాపకార్థం భర్త బూరగడ్డ అరుణ్ బాబు రూ. 3లక్షల వ్యయంతో స్కూల్ నందు వేదికను నిర్మాణం చేసి పాఠశాలకు బహూకరించారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పద్మభూషణ్ అవార్డు గ్రహీత యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ దంపతులు విచ్చేసి వేదికను, బూరగడ్డ లక్ష్మి సరోజినీ విగ్రహాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు బూరగడ్డ శ్రీకాంత్, ప్రముఖ కాంట్రాక్టర్ అడబాల అప్పారావు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన ఎస్వీఎల్ క్రాంతి విద్యార్థినిలు

విశాలాంధ్ర-అవనిగడ్డ : రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీలకు ఆరుగురు ఎస్వీల్ క్రాంతి జూనియర్ కళాశాల విద్యార్థినిలు ఎంపికైనట్లు కరస్పాండెంట్ దుట్టా ఉమామహేశ్వరరావు తెలిపారు. స్థానిక కళాశాలలో శుక్రవారం ఎంపికైన విద్యార్థినిలకు అభినందన కార్యక్రమం జరిగింది. సందర్భంగా ఉమామహేశ్వరరావు మాట్లాడు తూ విజయవాడ సిద్ధార్థ మహిళా కళాశాలలో జరిగిన అండర్ 19 స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీల్లో ప్రతిభ చూపడం ద్వారా కబడ్డీలో ఎన్ నందిని, త్రోబాల్లో బి దుర్గాశ్రీవల్లి, ఖోఖోలో టి జ్యోతి. ఎన్ నందిని, యు నారాయణమ్మ, జె శివసాయి ప్రణతి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు చెప్పారు. కరస్పాండెంట్ ఉమామహేశ్వరరావుతో పాటు ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు క్రీడాకారులను అభినందించారు.

పవన్ జోలికొస్తే ఖబర్దార్

- జనసేన నాయకులు

సమావేశంలో ప్లకార్డులను చూపుతున్న జనసేన నాయకులు

విశాలాంధ్ర - గుడివాడ : పవన్ కల్యాణ్ జోలికొస్తే రాష్ట్రంలో లక్షలాది జనసైనికులు తమ సత్తా ఎమిటో రుచి చూపిస్తారని జనసేన నాయకులు పాలంకి సారధిబాబు అన్నారు. శుక్రవారం స్థానిక జనసేన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఫ్యాక్షన్ రాజకీయాలకు తెర లేపారని, అందుకే పవన్ కాన్వాయ్ వెంట వైసిపి పార్టీకి చెందిన అగంతకుల రెక్కీ నిర్వహించారని, వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్రం తక్షణమే పవన్ కల్యాణ్ గారికి జెడ్ కేటగిరి సెక్యూరిటీని కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సందు పవన్, షేక్ మీరా షరీఫ్, మాచర్ల రామకృష్ణ (ఆర్కే), అర్జ.కృష్ణ, వడ్డె గిరి, కొట్టే శివ, షేక్ రబ్బాని, అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర - చల్లపల్లి : మండల పరిధిలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు శుక్రవారం ఉదయం శంఖుస్థాపనలు చేశారు. నాడు.. నేడు పథకంలో భాగంగా చల్లపల్లి శివారు గంగులవారిపాలెంలో రూ.22లక్షలతో నూతన అంగన్వాడీ కేంద్ర భవన నిర్మాణం, ఎస్టీ కాలనీలోని రవీంద్రభారతి స్కూలులో రూ.11.98లక్షలతో నూతన మరుగుదొడ్లు, మరమ్మత్తు పనులకు ఎమ్మెల్యే శంఖుస్థాపనలు చేశారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, జడ్పీటీసీ రాజులపాటి కళ్యాణి, ఏఎంసీ ఛైర్మన్ కడవకొల్లు నరసింహారావు, ఎంపీటీసీలు మోపిదేవి ద్వారకానాథ్, మేకా బంగారుబాబు, ఎంఈఓ కె.రాజ్ కుమార్ , ఈవోఆర్డీ బి. అశోక్, సీడీపీవో భానుమతి తదితరులు పాల్గొన్నారు.

శంకుస్థాపన శిలాఫలకం ధ్వంసం

విశాలాంధ్ర - చల్లపల్లి : లక్ష్మీపురం శివారు నాగపట్నం ఎంపీపీ స్కూలులో శంఖుస్థాపన శిలాఫలకాన్ని గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. నూతన ప్రహరీ నిర్మాణం, అభివృద్ధి పనులకు శుక్రవారం ఉదయం ఎమ్మెల్యే శంఖుస్థాపన చేయాల్సి ఉండగా, ఉదయాన్నే ఏర్పాట్లు చేసేందుకు వచ్చిన సిబ్బంది. శిలాఫలకం ధ్వంసమై ఉండటాన్ని చూసి అధికారులకు సమాచారం అందించారు. శిలాఫలకం ధ్వంసం కావటంతో శంఖుస్థాపన కార్యక్రమాన్ని వాయిదా వేయగా, ఈ ఘటనపై స్కూల్ హెచ్ఎం షేక్ జరీనా, వీఆర్వో ఎం.అమలేశ్వరరావులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

కష్టపడే వారికి పార్టీలో గుర్తింపు

- మాజీ ఎమ్మెల్యే రావి

ఇస్సాకు శుభాకాంక్షలు తెలుపుతున్న రావి

విశాలాంధ్ర - గుడివాడ : పార్టీకి ఎవరైతే అంకితభావంతో నిబద్ధతతో పని చేస్తారో అటువంటి వారిని పార్టీ ఎల్లప్పుడు గుర్తుపెట్టుకుని గుర్తింపును యిస్తుందని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం స్థానిక తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో నందివాడ మండలం పుట్టగుంట గ్రామ టీడిపి అధ్యక్షులు మద్దాలి ఇస్సాకును మచిలీపట్నం పార్లమెంట్ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధిగా నియమించిన సందర్భంగా రావి నియామకపత్రాన్ని అందజేశారు. అనంతరం ఇస్సాకు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం రావి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఇస్సాకు పార్టీ కొరకు మరింత కష్టపడాలన్నారు. రానున్న కాలంలో పార్టీ విజయానికి శ్రమించాలని, మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని రావి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రూరల్ పార్టీ అధ్యక్షులు వాసే మురళి, కొడాలి రామరాజు, దళిత సంఘం నాయకులు కంచర్ల సుధాకర్, నందివాడ మండలం పార్టీ అధ్యక్షులు సన్యాసిరావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పవన్‌పై రెక్కీ నిర్వహించిన వారిపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - బంటుమిల్లి : జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పై రెక్కీ నిర్వహించి హత్యాయత్నం చేయటంపై బంటుమిల్లి మండల జనసేన నాయకులు తీవ్రంగా ఖండించారు.శుక్రవారం స్థానిక అంబేద్కర్ సెంటర్లో మండల జనసైనికులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా తొలుత అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి అనంతరం జనసేన జనసైనికులు మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా జరుగుతున్న పరిణామాలు, చూస్తుంటే తీవ్ర దిగ్భ్రాంతి కలిగిస్తున్నాయని అన్నారు.జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఇంటి వద్ద, మరియు ఆయన కాన్వాయ్ వెంట కొంత మంది అగంతకుల రెక్కీ నిర్వహించిన వారి పై చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు. పవన్ కళ్యాణ్ జోలికొస్తే రాష్ట్రంలో లక్షలాది జనసైనికులు తిరగబడతారు జాగ్రత్త అని హెచ్చరించారు.పవన్ కళ్యాణ్ నీ ప్రజాస్వామ్యబద్ధంగా ఎదుర్కోలేకే దాడి చేయాలని కుట్రలు చేస్తున్నారు అని విమర్శించారు. నాదెండ్ల మనోహర్ విశాఖపట్నంలో పవన్ కళ్యాణ్ మీద దాడి చేయాలని కుట్ర జరిగిందని మాట్లాడితే డీజీపీ గానీ ముఖ్యమంత్రి గానీ స్పందించలేదంటే దాడికి కుట్ర జరిగిందని నేడు నిర్ధారణ అయింది అని ఆరోపించారు.కేంద్రం తక్షణమే పవన్ కళ్యాణ్ కి జెడ్ కేటగిరి సెక్యూరిటీని కేటాయించాలి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బంటుమిల్లి మండల అధ్యక్షుడు ర్యాలీ సత్యనారాయణ, ఉపాధ్యక్షులు దాసరి నాంచారయ్య (ఉమర్), గోట్రు రవి కిరణ్ , ప్రధాన కార్యదర్శులు అర్జా ఉమాశంకర్,జన్యావుల నాగబాబు, కార్యదర్శి సుబ్బు మారుబోయిన, చిటికినేని రవి తేజ, పుప్పాల సూర్యనారాయణ, పుల్లేటి దుర్గారావు, వెంట్రపాటి నాగబాబు,యలవర్తి ఆంజనేయులు, దూడల పాండు రంగారావు,పయ్యావుల,నాగఅంజనేయులు, బత్తుల సాంబశివరావు గారు,కొప్పినేటి నరేష్, కునంనేటి రామకొటేశ్వరావు, ముక్కుళ్ళ శ్రీనివాసరావు, ప్రత్తి రాంబాబు మరియు జనసైనికులు పాల్గొన్నారు.

కొలిక్కిరాని సర్వేలు.. సహకరించని ప్రజలు

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: మండలంలోని వివిధ గ్రామాలలో ప్రభుత్వ పథకాలకు సంబంధించి అధికారుల ఆధ్వర్యంలో ఉద్యోగులు చేపట్టిన సర్వే పనులు నెలలు గడుస్తున్నా ఓరొలిక్కిరావటం లేదు. ముఖ్యంగా రెవిన్యు శాఖ నేతృత్వంలో గత సంవత్సరం ప్రారంభించిన భూ రీ సర్వే పనులు ఎప్పటికి పూర్తికాగలవన్నది సంబంధిత అధికారులకే తెలియని పరిస్థితి ఉంది. భూ రీ సర్వే పనులలో భాగంగా తొలత గ్రామాల సరిహద్దులనూ ఆ తదుపరి మండల సరిహద్దులనూ కనుగొన్నారు. ఇక మూడవ దశలో ప్రైవేటు భూములనూ ,ఎసైన్డ్ భూములనూ,పోరంబోకు భూములనూ గుర్తించారు.రైతులకు చెందిన వ్యవసాయ భూములను సర్వే నెంబర్ల ఆధారంగా గుర్తించటంలో తీవ్ర జాప్యమ్ జరుగుతోంది. ఇందుకు ఆయా రైతులు అందుబాటులో లేకపోవుటయే ప్రధాన అవరోధంగా ఉంది. ఆరోగ్య సర్వే కూడా చేపట్టిన పరిస్థితులు ఉద్యోగ వర్గాలలో ఉత్కంటతను రేపుతున్నాయి. సర్వేలు సమస్యగా మారుతున్నాయి.

టైలర్స్ సమస్యలను పరిష్కరించండి

- రాష్ట్ర టైలర్స్ ఫెడరేషన్ చైర్మన్ షేక్ సుభాన్ బి

విశాలాంధ్ర - గుడివాడ : టైలర్స్ ఎదుర్కొంటున్న సమస్య లను పరిష్కరించేం దుకు సహకిరంచాలని మాజీ మంత్రి, గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నానిని రాష్ట్ర టైలర్స్ ఫెడరేషన్ చైర్మన్ షేక్ సుభాన్ బి కోరారు. శుక్రవారం స్థానిక శాసనసభ్యులు కొడాలిని కలిసి సమస్యలను వివరించారు. స్పందించిన నాని టైలర్స్ సమస్యలను తప్పకుండా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్తానని, సమస్యలు పరిష్కారం అయ్యేందుకు తన వంతు కృషిని చేస్తానని హామి యిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టైలర్స్ ఫెడరేషన్ ప్రెసిడెంట్ లంకపల్లి లాజర్, అధ్యక్షులు రసూల్, మహిళా అధ్యక్షురాలు చలసాని ఉమారాణి, బెజవాడ మంజుల, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే సింహాద్రి

విశాలాంధ్ర-అవనిగడ్డ : జీవితంలో ఉన్నతస్థాయికి ఎదిగేందుకు జాబ్ మేళా కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని, మన ప్రాంతం లో జరుగుతున్న జాబ్ మేళాను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకో వాలని ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు అన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏపీ స్కిల్ డెవలప్మెంట్ కార్పోరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాబేళా కార్యక్రమాన్ని ఎమ్మెల్యే సింహాద్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుబేరులు, పారిశ్రామిక వేత్తలుగా పేరు గడించిన వారందరూ ముందుగా చిన్న ఉద్యోగాలు చేసినవారేనని, నైపుణ్యం పెంచుకుని గొప్పస్థాయికి ఎదిగారన్నారు. అలాంటి వారిని. ఆదర్శంగా తీసుకుని ఉన్నతస్థాయికి చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో దివి మార్కెట్ కమిటీ ఛైర్మన్ కడవకొల్లు నరసింహారావు, ఎంపీపీ తుంగల సుమతీదేవి, ప్రిన్సిపాల్ డాక్టర్ డి ఉమారాణి, సర్పంచ్ గౌరుముచ్చు ఉమా, స్కిల్ డెవలప్మెంట్ అదనపు జిల్లా ఎగ్జిక్యూటివ్ డీవీ సందీప్, జిల్లా ప్లేస్మెంట్ ఎగ్జిక్యూటివ్, తుర్లపాటి మధు, ఈడీ ఎగ్జిక్యూటివ్ బి సుజిత్, కోఆర్డినేటర్లు జి పృధ్విజ, కె దిలీప్, ఆర్ ప్రశాంత్ కుమార్ తో పాటు పలువురు కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

అవినీతి రహిత అభివృద్ధికి ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలి

విశాలాంధ్ర-గన్నవరం : అవినీతి రహిత...అభివృద్ధి చెందిన భారతదేశ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని విజయవాడ ఇన్కమ్ టాక్స్ ప్రిన్సిపల్ కమిషనర్ ఎం. అనిల్ కుమార్ అన్నారు. విజిలెన్స్ అవేర్నెస్ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయంలో కరప్షన్ ఫ్రీ ఇండియా - ఫర్ ఏ డెవలప్డ్ నేషన్ అనే ఇతివృత్తం పై సమావేశం జరిగింది. విమానాశ్రయ డైరెక్టర్ ఎం. లక్ష్మీకాంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథి అనిల్ కుమార్ మాట్లాడుతూ... సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ ఆధ్వర్యంలో... కేంద్ర ప్రభుత్వం ఈ వారోత్సవాలు నిర్వహిస్తోందన్నారు. ఉద్యోగులతో పాటు పౌర యువతను కూడా అవినీతిపై చేసే పోరాటానికి భాగస్వాములు చేయడామే ఈ వారోత్సవాల ముఖ్య ఉద్దేశం అన్నారు. సీనియర్ ఉద్యోగులు నుంచి జూనియర్ ఉద్యోగి వరకు ప్రతి ఒక్కరు అవినీతిపై జరుగుతున్న పోరాటంలో తమ వంతు పాత్రను పోషించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఓ స్వచ్ఛంద సంస్థకు రక్తదానం చేసిన విమానాశ్రయ సిబ్బందికి ప్రశంసా పత్రాలను అనిల్ కుమార్ అందజేశారు. ఈ కార్యక్రమంలో విమానాశ్రయం ఫైనాన్స్ విభాగం జాయింట్ జనరల్ మేనేజర్ బివి. సూర్య భగవానులు, ఎలక్ట్రికల్ విభాగం జాయింట్ జిఎం పివి. రామారావు, మానవ వనరుల విభాగం మేనేజర్ ఏ.మాధవి రాణి, విమానాశ్రయ భద్రతాధికారి కే. వెంకటరత్నం ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వం దాల్వాకు అనుమతి ఇవ్వాలి

- రైతుసంఘం నాయకులు

మాట్లాడుతున్న రైతుసంఘం నాయకులు

విశాలాంధ్ర - బంటుమిల్లి : ప్రభుత్వం ఈ ఏడాది దాల్వా కు అనుమతి ఇవ్వాలని స్థానిక రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం సాయంత్రం స్థానిక కామ్రేడ్ గుండాబత్తుల ఆంజనేయులు స్మారక భావనము నందు రైతు సంఘం నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం తూర్పు కృష్ణా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు మాట్లాడుతూ సముద్ర తీర ప్రాంతమైన బంటుమిల్లి, కృత్తివెన్ను మండలాలలో గతంలో అపరాలు సాగుచేసిన తీవ్రంగా రైతులు నష్టపోయారు అన్నారు. చౌడు భూములు కావడంతో దాల్వా లేక దిగుబడులు తగ్గుతున్నాయన్నారు. ప్రభుత్వం ఈ ప్రాంతంలో రైతులకు దాల్వ ఇచ్చి ఆదుకోవాలని వీరు అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు లంక దాసుల అజయ్ ఘోస్, సుజ్ఞానం జనార్ధన రావు, సమ్మిట నాంచారయ్య, వీరంకి కోటేశ్వరరావు, పట్టపు ఏసుబాబు తదితరులు ఉన్నారు.

జనసేన ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలతో నిరసన



నల్లబ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న జనసేన నాయకులు, కార్యకర్తలు

విశాలాంధ్ర - గుడివాడ : జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఇంటి ముందు రెక్కీ నిర్వహించిన వారిని ఇంతవరకు అదుపులోకి తీసుకు పోవడం దురదృష్టకరమని గుడివాడ నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం స్థానిక కోతి బొమ్మ సెంటర్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం ఎదుట జనసైనికులు నల్ల బ్యాడ్జీలు కట్టుకొని మోకాళ్లపై నిలబడి, ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాన్ని చేపట్టి, అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ పై ఈగ వాలిన జనసైనికుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని వెంటనే పవన్ కళ్యాణ్‌కు జడ్ ప్లస్ కేటగిరి కేటాయించాలని కోరారు. పవన్‌ను వ్యక్తిగతంగా విమర్శిస్తున్న కొడాలి నాని నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడకపోతే తగిన మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కొదమల గంగాధర్, గజేంద్ర, వేమూరి త్రినాథ్, రాజేష్, కిరణ్, తదితరులు పాల్గొనడం జరిగింది.

నేడు ఉచిత నేత్ర వైద్యశిబిరం

విశాలాంధ్ర - చల్లపల్లి : చల్లపల్లి పీఏసీఎస్ ఆధ్వర్యంలో సొసైటీ ఆవరణలో శనివారం ఉదయం 9 గంటల నుంచీ మధ్యాహ్నం రెండు గంటల వరకు ఉచిత నేత్ర వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు సొసైటీ అధ్యక్షులు పాగోలు ఫణి, కార్యదర్శి తోట కృష్ణారావులు తెలిపారు. ఏలూరు ఆశ్రమ ఆసుపత్రి వైద్యులచే ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి ఆపరేషన్లు అవసరమైన వారికి ఉపరేషన్లు చేయటం, ఉచితంగా కళ్లజోళ్లు, కంటి అద్దాలు ఇవ్వనున్నట్లు చెప్పారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తారని తెలిపారు.

విశాలాంధ్ర
ఎన్టీఆర్ జిల్లా

ఈ-క్రాప్ నమోదుతో బహుళ ప్రయోజనాలు

విశాలాంధ్ర-తిరువూరు: పంటల సాగు వివరాలను ఈ-క్రాప్ నమోదు చేయించు కోవడం వల్ల అనేక ప్రయోజ నాలు ఉన్నాయని జిల్లా జాయింట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ ఎం విజయ భారతి అన్నారు. మండలంలోని లక్ష్మీపురం గ్రామ సచివాలయంలో శుక్రవారం జరిగిన ఇ-పంట నమోదు ముసాయిదా జాబితా సామాజిక తనిఖీ గ్రామ సభలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో రైతులు సాగుచేసిన పంటల వివరాలను నమోదు చేయించుకున్న రైతుల ముసాయిదా జాబితాలను అన్ని రైతు భరోసా కేంద్రాలలోని నోటీసు బోర్డులలో వ్యవసాయాధికారులు ప్రదర్శించారని, రైతులు జాబితాలను పరిశీలించి, మార్పులు చేర్పులు ఏమైనా ఉంటే రాత పూర్వకంగా అభ్యంతరాలను తెలియజేయాలన్నారు. సవరణల అనంతరం ఖరారు చేసిన జాబితాల ప్రామాణికంగానే ప్రభుత్వం మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేస్తుందన్నారు. బ్యాంకుల నుంచి సున్నా వడ్డీ పంట ఋణాలు, ప్రకృతి వైపరీత్యాల వల్ల కలిగిన నష్టాలకు నష్టపరిహారమే కాకుండా ఉచిత పంటల బీమా ద్వారా ఇన్సూరెన్స్ నగదు కూడా పొందవచ్చునని జేడీఏ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తిరువూరు ఏడీఏ డాక్టర్ జీ కెనడి, తిరువూరు, మండల వ్యవసాయాధికారిణి పద్మ, ఆయా మండల ఏవోలు డీ శ్రీనివాస రావు, కే వెంకటేశ్వర్లు, లక్ష్మీపురం గ్రామ సర్పంచ్ శ్రీనివాసరావు, లక్ష్మీపురం సొసైటీ డైరెక్టర్ రమణా రెడ్డి, వీహెచ్ఏ శాంతి, రైతులు పాల్గొన్నారు.

వీఎంసీలో ఫ్రైడే ఓపెన్ ఫోరం

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగర పాలక సంస్థ జోనల్ కార్యాలయాల్లో పట్టణ ప్రణాళిక సిబ్బంది శుక్రవారం ఫ్రై డే ఓపెన్ ఫోరం నిర్వహించారు. ఈ ఓపెన్ ఫోరంలో సుమారు 12 మంది భవన నిర్మాణ దారులు పాల్గొని తమ సమస్యలను తెలిపారు. పలు అనుమానములను నివృత్తి చేసుకు న్నారు. మూడు సర్కిల్ కార్యాలయాల్లో నిర్వహించిన మేళాలో ఎల్ఆర్ఎస్‌లు, భవన నిర్మాణాలకు సంబందించిన పలు అంశాలపై దరఖాస్తులను అందజేశారు. దరఖాస్తులపైన, భవన నిర్మాణ అనుమతులపై భవన నిర్మాణారులు, బిల్డర్లకు ఉన్న పలు సందేహాలను సంబంధిత అధికారులు నివృత్తి చేసుకున్నారు. మూడు సర్కిల్ కార్యాలయాల్లో జరిగిన పై ఓపెన్ ఫోరం మేళాలో దాఖలు చేసిన 2 దరఖాస్తులను తక్షణమే పరిష్కరించటం జరుగుతుందని, ప్రతి శుక్రవారం ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 1.00 వరకు మూడు సర్కిల్ కార్యాలయాల్లో ఓపెన్ ఫోరం నిర్వహించటం జరుగుతుందని అధికారులు తెలిపారు. లైసెన్సెడ్ సర్వేయర్‌లు, లైసెన్సెడ్ టెక్నికల్ పర్సన్స్, ఇంజనీర్‌లకు, భవన నిర్మాణదాలకు తెలిపారు. నగరంలోని5 3 సర్కిల్ కార్యాలయాలకు చెందిన పట్టణ ప్రణాళిక విభాగంలోని టీపీబీఓ, టీపీఎస్, టీపీఓలు, అసిస్టెంట్ సిటి ప్లానర్లు, డిప్యూటీ సిటీ ప్లానర్ల ద్వారా ఫ్రై డే ఓపెన్ ఫోరం నిర్వహించటం జరుగుతుందని తెలిపారు.

పరవశింపజేసిన చిత్ర గీతాలాపన

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : బి.వి.ఆర్ ఆర్కెస్ట్రా,ఆంధ్ర ఆర్ట్స్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం హనుమంతరాయ గ్రంథాలయం హాలులో జరిగిన సినీ సంగీత విభావరి శ్రోతల హృదయాలను పరవశింప చేసింది. బి వి ఆర్ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు బి వి రామమోహనరావు నేతృ త్వంలో జిలాని ఖాన్ పర్యవేక్షించారు. వ్యాఖ్యాతగా డేవిడ్ రాజు వ్యవహరించారు. లక్ష్మీ తులసి, వి కామేశ్వరి,రత్నకుమారి, రూపాసత్యశ్రీ,శ్యాంప్రసాద్,సయ్యద్ అలీ, శివశర్మ, రామకృష్ణ, వేణుగోపాల్‌లు గాయనీ గాయకులుగా ఎన్టీఆర్, ఏఎన్ఆర్, శోభన్ బాబు, కృష్ణ, చిరంజీవి నటించిన చిత్రాలలోని పాటలను జన రంజకంగా పాడి శ్రోతల కరతాళ ధ్వనులందుకున్నారు. అతిథులుగా గోళ్ళ నారాయణరావు, బివి వీరభద్రరావు, జ్ఞాన కిషోర్,చింతకాయల చిట్టిబాబు,ఆదిరాల జయప్రభు, కారుమంచి రాజు తదితరులు కళాకారుల గాన మాధుర్యాన్ని అభినందిస్తూ ప్రసంగించారు.

వత్సవాయి మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలిగా గంగిపోగు శిరీష

విశాలాంధ్ర-వత్సవాయి : మండల కేంద్రమైన వత్సవాయిలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో వత్సవాయి మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలుగా ఏపీఎం శ్రీనివాస రావు ఆధ్వర్యంలో గంగిపోగు శిరీష శుక్రవారం ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతాయుతంగా సమాఖ్య అధ్యక్షురాలిని చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. మహిళలకు పూర్తిస్థాయిలో స్వయం సహాయక శక్తిగా డ్వాక్రా మహిళలను ప్రోత్సహిస్తామని ప్రభుత్వ సంక్షేమ ఫలాలను మరియు అవకతవకలన్నిటిని సరిచేసి సన్మార్గంలో పెడతానని ప్రతి అంశాలపై క్షుణ్ణంగా పరిశీలించి మహిళా అభివృద్ధి కోసం సంక్షేమం కోసం పాటుపడతానని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు సిబ్బంది మరియు వైకాపా ప్రముఖ నాయకులు గాదెల రామారావు మరియు గుత్తా శంకర్రావు జిల్లా నాయకులు మాదాల వీరయ్య చౌదరి జడ్పిటిసి దేవమణి శ్రీనివాస్ వేమిరెడ్డి వెంకట నారాయణ రెడ్డి యువ సర్పంచ్ కొట్టే నగేష్ తదితర పార్టీ ప్రముఖులు పాల్గొన్నారు.

ఆర్టీసీ లక్కీడ్రా విజేతలకు బహుమతులు

విశాలాంధ్ర-తిరువూరు: సకుటుంబ సమేతంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం సురక్షిత మని తిరువూరు డిపో మేనేజర్ ఏ వేణు అన్నారు. శుక్రవారం స్థానిక డిపో ప్రాంగణంలో తిరువూరు డిపోలో శుక్రవారం తిరువూరు-మధిర రూట్ సర్వీసుల్లో ప్రయాణించిన బస్సు ప్రయాణికుల టికెట్స్ ని డ్రా తీశారు. తిరువూరు -మధిర, తిరువూరు టు విజయవాడ రూట్ లో లక్కీ డ్రాలో గెలుపొందిన విజేతలు కే వినయ్ కుమార్, బి రామారావు లకు డీ ఎం వేణు, కంట్రోలర్ సోమ శేఖర్ లు బహుమతులు అందజేశారు. ప్రయాణికుల భద్రతకు ఆర్టీసీ అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. కొరియర్, పార్సిల్ సర్వీసులు కూడా అందుబాటులో ఉన్నందున ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రయాణికుల సమక్షంలో ఈ కార్యక్రమంలో ఎస్టీఐ ఆశాజ్యోతి సిబ్బంది పాల్గొన్నారు.

ఆంధ్ర హాస్పిటల్‌లో గుండెకు అరుదైన శస్త్ర చికిత్స



విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): విజయవాడ ఆంధ్రహాస్పటల్స్ చిన్నారుల గుండెకు అరుదైన శస్త్ర చికిత్సలు నిర్వహించారు. అతి క్లిష్టమైన కవాట సమస్యలున్న చిన్నారులకు విజయవంతంగా శస్త్ర చికిత్స చేసినట్లు డాక్టర్ పీవీ.రామారావు తెలియజేశారు. శుక్రువారం హార్ట్ అండ్ బ్రెయిన్ ఆంధ్రహాస్పటల్‌లో విలేకరుల సమావేశ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రహాస్పటల్స్ హీలింగ్ లిటిల్ హార్ట్స్, యుకే చారిటీ సౌజన్యంతో 24వ ఉచిత గుండెకు శస్త్ర చికిత్స క్యాంపు విజయవంతగా పూర్తి చేశామన్నారు. ఈ వైద్య బృందంలో వైద్యులు విక్రమ్, దిలీప్, ప్రేమ్ వేణుగోపాల్, సరఫరాజ్ రహీమాన్, మహమ్మద్, దెబోరాహ్, సౌమ్య, రాజేంద్రన్, తదితరలు విదేశాలు నుంచి వచ్చి అత్యంత క్లిష్టమైన గుండె శస్త్ర చికిత్సలు చేశామన్నారు. గత ఏడు సంవత్సరాలుగా ఇప్పటి వరకు 24 సార్లు ఉచిత గుండె ఆపరేషన్ల క్యాంపు నిర్వహించారన్నారు. ముమ్ముందు కూడా ఈరకమైన గుండె ఆపరేషన్లు ప్రతి మూడు నెలలకోసారి ఆంధ్రహాస్పటల్స్ జరుగుతాయన్నారు.

ఐడీబీఐ బ్యాంక్ డిపాజిట్‌లలో మరో వేరియంట్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఐడీబీఐ 700 రోజుల అమృత్ మహోత్సవ్ డిపాజిట్‌పై 7.50 శాతం వడ్డీరేటు అందిస్తోన్న విషయం తెలిసిందే. ఈ బ్యాంక్ తమ అమృత్ మహోత్సవ్ డిపాజిట్‌లలో కొత్తగా మరో వేరియంట్‌ను పరిచయం చేసింది. కేవలం 700 రోజులకు గరిష్టంగా 7.50 శాతం వడ్డీరేటు అందిస్తారు. దీనితో పాటుగా 555 రోజుల అమృత్ మహోత్సవ్ డిపాజిట్లపై వడ్డీరేటును 6.50 శాతం నుంచి 7.00 శాతానికి పెంచారు.

భ్రమరాంబపురం వాసుల పట్టాల మంజూరుకు

ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తాం

జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : కృష్ణలంక భ్రమరాంబపురం ప్రభుత్వ భూమిలో నివాసంవుంటున్న వారికి పట్టాలను మంజూరు చేసేందుకు ప్రభుత్వానికి నివేదిక సమర్పించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. కృష్ణలంక భ్రమరాంబపురంలో ఆక్రమణలను శుక్రవారం కలెక్టర్ రెవెన్యూ అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కృష్ణానదీ తీరాన పద్మావతి ఘాట్‌ను అనుకుని ఉన్న భ్రమరాంబపురంలో గతంలో 21 సర్వే నెంబర్లకు చెందిన 23.16 ఎకరాల భూమిని రుద్రభూమికి కేటాయించడం జరిగిందన్నారు. దీనిలో విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిరక్షణలో 14.21 ఎకరాల భూమిలో ప్రస్తుతం ఉన్న గ్యాస్, విద్యుత్, ఫైర్‌వుడ్ ఆధారిత శ్మశానవాటికలను నిర్వహిస్తున్నారన్నారు. మిగిలిన భూమిలో సుమారు 1180 కుటుంబాలు పూర్వకాలం నుండి ఇళ్లను నిర్మించుకుని నివాసం ఉంటున్నారన్నారు. నివాసితులు తమ నివాస గృహాలకు శాట్యూరేషన్ పద్దతిలో పట్టాలు మంజూరు చేయమని ప్రజా ప్రతినిధులు, అధికారులను కోరడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో భ్రమరాంబపురం ప్రాంతాన్ని రెవెన్యూ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించినట్లు తెలిపారు. ఈ విషయంపై మరింత అధ్యయనం చేసి ప్రభుత్వానికి సమగ్ర నివేదికను సమర్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వెన్నెల శ్రీను, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ నాగమల్లేశ్వరరావు, వీఆర్‌వోలు వి.లలిత, ఎం.వీరమ్మ, డి.సుధాకర్, కార్పొరేషన్ సర్వేయర్ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛసర్వేక్షణ్‌లో ప్రథమ స్థానమే లక్ష్యంగా కృషి చేయాలి

నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ ఎం.శ్యామల

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : స్వచ్ఛసర్వేక్షణ్‌లో నగర పాలక సంస్థ ప్రథమ స్థానం సాదించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వీఎంసీ అదనపు కమిషనర్ ఎం.శ్యామల సంబందిత అధికారులను ఆదేశించారు. నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశాల మేరకు నగరంలోని మూడు సర్కిల్ కార్యాలయాల్లో స్వచ్ఛసర్వేక్షణ్‌పై శుక్రవారం ప్రత్యేక సమవేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యూసర్ ఫీ కలక్షన్ వారానికి డివిజనన్ వారీగా రూ.8 లక్షల టార్గెట్, డీ అండ్ ఓ ట్రేడ్ లైసెన్సు కలక్షన్, క్లాప్ వెహికాల్స్(ఆటోస్) బరువును సక్రమంగా ఉపయోగించుకొని మొదటి ట్రిప్ 750కిలోలు, రెండొవ ట్రిప్ 500 కిలోలు ఉండేలా సక్రమంగా ఉపయోగించుకోవటం, ప్లాస్టిక్ నిషేధం సక్రమంగా అమలు చేయటం, స్వచ్ఛసర్వేక్షణ్ కంపోనేంట్స్-పబ్లిక్ టాయిలెట్స్, కమ్యూనిటి టాయిలెట్స్ రిపేర్లు చేయించి మెరుగైన పద్దతులతో నిర్వహించుటం, నివాస ప్రాంతాలు, వాణిజ్య ప్రాంతాల్లో స్వచ్ఛసర్వేక్షణ్ నిబంధనల ప్రకారం చూసుకోవటం, మూలాలు(సోర్స్) విభజన అమలు అయ్యే విధంగా చూడటం, ఫ్రీ పోట్ హెూల్స్, నో జీవీపీఎస్, నో యూజీడీ ఓవర్ ఫ్లో, నో సాలిడ్ వేస్ట్ ఇన్ థ డ్రెన్స్, వాణిజ్య ప్రాంతాల్లో ట్విన్ బీన్స్ సరిపడ ఏర్పాటు చేయటం, బస్ స్టాపుల్లో ట్విన్ బీన్స్ ఏర్పాటు చేయటం, దశల వారిగా బీన్స్ తొలగించటం, 3ఆర్ అమలు చేయటం, హెూం కంపోస్టింగ్ చూడటం తదితర విషయాలపై పూర్తి స్థాయిలో నిర్వహించి స్వచ్ఛసర్వేక్షణ్‌లో ప్రథమ స్థానం వచ్చేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జోనల్ కమిషనర్‌లు కె.టి.సుధాకర్, డాక్టర్ ఏ.రవిచంద్, హెల్త్ ఆఫీసర్లు డాక్టర్ సురేష్‌బాబు, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ ఇక్బాల్ హుస్సేన్, శానిటరీ సూపర్వైజర్లు, శానిటరీ ఇనస్పెక్టర్లు, శానిటరీ సెక్రెటరీలు, అధికారులు పాల్గొన్నారు.

ఆటోనగర్‌లో సమస్యల పరిష్కారానికి కృషి

-ఏటీఏ అధ్యక్షులు రాజనాల వెంటకరమణరావు

విశాలాంధ్ర-విజయవాడ : ఆటోనగర్‌లో ఉన్న మౌలిక సదుపాయల సమస్యలను పరిష్కరించటానికి కృషి చేస్తానని ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ (ఏటీఏ) అధ్యక్షులు రాజనాల వెంకటరమణారావు (బాబ్జి) అన్నారు. ఏటీఏ సర్వసభ్య సమావేశం అసోసియేషన్ హాల్‌లో శుక్రవారం బాబ్జి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడోసారి అధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీవో నెంబర్ 5, 6 లకు వ్యతిరేకంగా ఆటోనగర్ బంద్‌ను జయప్రదం చేసి జీవోను ఆపగలిగినందుకు అన్ని సంఘాల అధ్యక్ష కార్యదర్శులకు సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ప్రస్తుతం ఉన్న సమస్యలు వాటి పరిష్కారాల కోసం ఏ విధంగా కృషి చేస్తుంది వివరించారు. ఆటోనగర్‌కు మంచినీటి సౌకర్యం, పారిశుధ్యం, వీధి దీపాలు సమస్యలు నిత్యం వెంటాడుతూనే ఉన్నాయని ఈ సమస్యల పరిష్కారానికి పాలకవర్గంతో కలిసి ఐల వారి సహకారంతో కృషి చేస్తాను అని తీర్మానం చేశారు. ఈ సమావేశంలో తొలుత మరణించిన ఏటీఏ సభ్యులకు నివాళులర్పించారు. ఈ సమావేశంలో కార్యదర్శి రావి రామచంద్రరావు, కోశాధికారి సయ్యద్ హుస్సేనీ బాబా, ఉపాధ్యక్షులు వడ్లాని రాఘవులు, సహాయ కార్యదర్శి లంక దుర్గారావు, గంధం వెంకటేశ్వరరావు, సంపర మల్లేశ్వరరావు ,పాగోలు శ్రీనివాసరావు, షేక్ బందగి తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి

విశాలాంధ్ర -తిరువూరు: సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రతి ఒక్కరూ వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని తిరువూరు మండల అర్బన్ పీ హెచ్ సీ సబ్ యూనిట్ అధికారి వీ శ్రీనివాసరావు అన్నారు. శాంతినగర్ సచివాలయం పరిధిలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. నివాస గృహాల మధ్య ఖాళీ స్థలాలలో నీరు నిల్వ ఉండి దోమలు వృద్ధి చెందుతాయని, దానివల్ల సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని తెలిపారు. వాడేసిన టైర్లు, కొబ్బరి బొండాలు, పనికిరాని పాత్రలు, ఎయిర్ కూలర్ లలో నిలువ ఉన్న నీటిలో దోమలు పెరిగే అవకాశం ఉన్నందున వాటిని తొలగించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ జగదీష్, హెల్త్ సూపర్వైజర్ కే రవి, హెచ్ వీ పద్మావతి, ఏఎన్ఎం కుసుమ కుమారి. ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

నోవాటెల్‌లో ఉత్సాహంగా కేక్ మిక్సింగ్ వేడుక

విశాలాంధ్ర-విజయవాడ : నగరంలోని వరుణ్ నోవాటెల్‌లో సంవత్సరాంతపు ఆనందం, క్రిస్మస్ యొక్క వెచ్చదనాన్ని స్వాగతించేందుకు హెూటల్ ఐకానిక్ టెర్రస్ వేదికలో సాంప్రదాయ కేక్ మిక్సింగ్ వేడుకను ఉత్సాహంగా నిర్వహించారు. జరుపుకున్నారు. హెూటల్ ప్రారంభమైనప్పటి నుండి, నగరంలో చాలా మంది ఇష్టపడే ఈ ఈవెంట్ కోసం అతిథులు వేచిచూస్తారు. ఎగ్జిక్యూటివ్ చెఫ్ సూరజ్ కుమార్ సాహూ తన బృందంతో పాటు, ఆపిల్ ఫౌండేషన్‌కు చెందిన పిల్లలు, ప్రత్యేక ఆహ్వానితులు, హెూటల్ అతిథులు ఈ పండుగ వేడుకలో నూతనోత్తజంతో ఆడంబరంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సుందరమైన ప్రదేశంలో అతిథులు అప్రాన్లు, గ్లౌజులు ధరించి, క్యాండీడ్ ఫ్రూట్స్, వివిధ రకాల గింజలు ఆల్కహాల్ వెరైటీల ఉల్లాసమైన మిశ్రమాన్ని మిక్స్ చేయడంతో మంచి అనుభూతి కలిగించింది. ఆహ్లాదకరమైన హాయ్-టీ సన్నాహాలు, రిఫ్రెష్ పానీయాలను ప్రదర్శించారు, ఈ వేడుక అతిథులలో ఉత్సాహంగా నింపింది. ఈ సందర్భంగా కేక్ మిక్సింగ్ వేడుకను ఉద్దేశించి నోవాటెల్ విజయవాడ హెూటల్ మేనేజర్ అభిషేక్ పాణి మాట్లాడుతూ ు. "శుభవార్తలను జరుపుకోవడానికి మనమందరం కలిసి ఉండే కేక్ మిక్సింగ్ యొక్క కమ్యూనిటీ వేలం పాట ఎల్లప్పుడూ వ్యక్తిగత ఇష్టమైన ఈవెంట్. ఈ సంవత్సరం, ఆపిల్ ఫౌండేషన్ నుండి అనాథలతో కలిసి ఈ ఆనందకరమైన వేడుకను ఆస్వాదించడం మాకు సంతోషకరమైన సమయం అన్నారు. పండుగ ఆనందానికి సాక్షి కేక్ మిక్సింగ్ యొక్క పురాతన సంప్రదాయం అన్నారు. ఇది కిస్మస్ ప్రారంభ వేడుక అన ఇచెప్పారు. పండుగలు పంట కాలానికి సమృద్ధి, ఆశీర్వాదాలను సూచిస్తాయని తెలిపారు. క్రిస్మస్ వేడుకలు అనేది మరొక సమృద్ధిగా సంవత్సరం తెస్తుందనే నమ్మకం పునరుద్ధరిస్తుందని పేర్కొన్నారు. .నోవాటెల్ విజయవాడ వరుణ్ కేక్ మిక్సింగ్ వేడుక ఈ సంవత్సరం ఆనందం, నవ్వు, మరపురాని జ్ఞాపకాలతో నిండిన ఒక సంపూర్ణమైన అనుభవం అన్నారు. హెూటల్ సిబ్బంది యాజమాన్యం చేసిన కృషి హాజరైన వారందరికీ చిరస్మరణీయమైనదని వివరించారు.

వలంటీర్ ఔదార్యం

విశాలాంధ్ర-గంపలగూడెం : గంపలగూడెం మండల పాత్రికేయులు భూపాల్ అప్పారావు కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నాడు. ఆయన కిడ్నీ డయాలసిస్ చేయించుకోవడానికి విజయవాడ ప్రభుత్వ హాస్పిటల్లో చేరారు. వారికి పెన్షన్ ఇవ్వడానికి గంపలగూడెం గ్రామ వాలంటీర్ రేగళ్ల శివ కృష్ణారెడ్డి గంపలగూడెం కు 75 కిలోమీటర్ల దూరంలో ఉన్న విజయవాడకు వెళ్లి హాస్పటల్లో ఉన్న పాత్రికేయులు అప్పారావుకు పెన్షన్ అందజేసి తన ఔదార్యాన్ని చాటుకున్నారు.

GOVERNMENT OF ANDHRA PRADESH
MUNICIPAL ADMINISTRATION DEPARTMENT
JAGGAYYAPET MUNICIPALITY
'e"-PROCUREMENT TENDER NOTICE

FILE NAME	NO.OF WORKS	ECV IN LAKHS	BID DOCUMENT
Roc.No.1317/ 2022/General Fund	1 No's	2.71	1. Downloading Starting Date & Time : 05-11-2022 & 11.30 AM 2. Downloading Ending & Date Time : 08-11-2022 & 3.00 PM 3. Submission Closing Date & Time : 08-11-2022 & 3.30PM

Name and address : Municipal Commissioner, Jaggayyapet Municipality
Pin Code No : 521175, Fax No : 08654-222042
Further details can be see @ 'e'-Procurement market place
www.tender.apeprocurement.gov.in

Sd/- Sri **T. Rambhupal Reddy,** Commissioner
Jaggayyapet Municipality

గురుకుల విద్యార్థిని అదృశ్యం

విశాలాంధ్ర, విస్సన్నపేట టౌన్: గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదివే ఒక బాలిక గురువారం రాత్రి అదృశ్యమైన ఘటన విస్సన్నపేట మండలంలో వెలుగుచూసింది. ఎ.కొండూరు మండలానికి చెందిన బాలిక రాత్రి 9గంటల అనంతరం విద్యాలయంలో కనిపించ లేదని, ఈ విషయమై శుక్రవారం ఉదయం విస్సన్నపేట పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు విద్యాలయ ప్రిన్సిపల్ తెలిపారు. విస్సన్నపేట ఎస్ఐ పి.కిశోర్ కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించారు. బాలిక అదృశ్యం వెనుక ప్రేమ వ్యవహారం ఉందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్,
కొసమట్టం సిటీ సెంటర్, ఫ్లోర్ నెం. 4 అండ్ 5,
టి.వి. రోడ్డు, కొట్టయమ్, కేరళ-686001

బంగారు ఆభరణముల వేలం ప్రకటన

కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్.,

ఇందుమూలముగా మీకు తెలియజేయడమేమనగా ఇక్కడ కొసమట్టం ఫైనాన్స్‌లో బంగారం మీద ఋణం, వడ్డీ కట్టక గడువు సమయం మించిపోయిన బంగారము క్రింద తెలుపబడిన జి.యల్.నెంబర్ల ప్రకారం బహిరంగంగా వేలం వేయుచున్నాము. ఈ వివరములు ముందే మేము మీకు రిజిష్టరు లెటర్స్ ద్వారా తెలిపియున్నాము. ఇదే వివరాలు ఏదైనా బ్రాంచిలో వేలము వేయుచున్నామో అదే బ్రాంచిలో జి.యల్.నెంబర్ల ప్రకారం నోటీసు బోర్డులో పెట్టడం జరిగింది.

బంగారం వేలం వేయు స్థలం : వేలం వేయు బంగారం వివరములు :

కృష్ణాజిల్లా : కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్, మాచవరం బ్రాంచి, డోర్ నెం. 32-26-12/బి/2, కార్మికనగర్, పోస్టాఫీస్ ఎదురుగా, మాచవరం, విజయవాడ-520 004. **ఫోన్ : 0866-2435459, తేది: 16-11-2022 ఉదయం 09:30 గంటలకు**

అజిత్‌సింగ్‌నగర్: 4913 5295 5733 5765 5778 5783 5802 5900 5941 5988 5994 5999 6045 6046 6056 6111 6121 6155. **గన్నవరం:** 173 180. **గుడివాడ:** 2724 2928 3038. **మాచవరం:** 7028 7029 7331 8590 8728 9651 9656 9691 9710 9724 9730 9745 9765 9772 9803 9816 9873 9880 9881 9908 9926 9930 9944 9948 9953 9957 9958. **నూజివీడు :** 10249 10268 10283 10285 10286 10296 10313 10314 10344 10348 10353 10416 10424 10454 10478 10483 10490 10496 10513 10519 10522 10537 10540 10543 10549 10550 10553 10558 10563 10600 10612 10635 10639 10641 10652 10655 10658 10662 10674 10684 10686 10688 10690 10708 10710 10738 10739 10788 10792 10796 10804 10812 10814 10836 10840 10849. **తిరువూరు:** 2322 2324 2325 2326 2337 23582367 2378 2469 2470 2473 2483 2500 2525 2542 2568 2580 2608 2613 2618 2620 2624 2656. **ఉయ్యూరు:** 9087 9751 10013 15330 16103 16406 16799 17078 17091 17116 17134 17188 17223 17257 17277 17382 17401 17409 17438 17536 17546 17554 17556 17685 17686 17695 17733 17920 17952 18018 18092. **మచిలీపట్నం :** 9500 9523 9555 9862 9911 10276 10285 10300 10305 10309 10310 10326 10344 10353 10390 10402 10412 10426 10428 10429 10439 10458 10459 10463 10480 10481 10490 10498 10516 10522 10544 10545 10559 10571 10619 10623 10650 10676 10686 10702 10736 10791 10819 10825 11413

నోట్: 1) వేలంలో పాల్గొనదలచినవారు రూ. 1,00,000/- కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్ పేరుపైన ఆర్‌టిజిఎస్ లేదా డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా ఉ. 11. గం. లోపు డబ్బు డిపాజిట్ చేయాలి. వేలం తరువాత ఎవరు డిపాజిట్ చేస్తారో వారికి డబ్బు వెనక్కి ఇవ్వబడును. (2) వేలానికి వచ్చినవారు గుర్తింపు కార్డు, లేదా రెసిడెన్స్ ప్రూఫ్ తప్పనిసరిగా తీసుకుని రావాలి. లిస్ట్‌లో వున్న మొత్తం బంగారం చెప్పినరోజు వేలం వెయ్యకపోతే మరుసటి రోజు ఆఫీసు పనిచేయు వేళల్లో బంగారు వేలం వేయడానికి, వేలం సమయాన్ని ఎటువంటి నోటీసు ఇవ్వకుండా మార్చడానికి మా కంపెనీకి పూర్తి అధికారం ఉంది. వేలంలో బంగారం తీసుకున్న వారు 5 శాతం అదేరోజు కట్టాలి. ఒక వారం రోజులలో మిగతా నగదు కట్టి బంగారం తీసుకుని వెళ్ళాలి. తేది, స్థలం మార్పుటకు కంపెనీ వారికి సర్వహక్కులు కలవు. పూర్తి వివరాల కోసం 15-11-2022వ తేదీ లోపు సంప్రదించగలరు. ఫోన్ : 0866-2435456

తేది: 05-11-2022 విజయవాడ. ఆథరైజ్డ్ ఆఫీసర్, కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్.

గ్రామ పంటలే మన ఆరోగ్యానికి రక్ష

- మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : ప్రకృతి అందించిన మన గ్రామం పంటలే మన ఆరోగ్యానికి రక్షని, ప్రకృతిని ప్రేమిస్తే మనలను ప్రకృతి ప్రేమిస్తుం దని, ప్రకృతి సంస్కృతి కలిస్తేనే ఉజ్వలభవిష్యత్ ఉంటుందని మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు అన్నారు. విజయవాడ సమీపంలోని పెనమలూరు గ్రామం వద్ద నిర్వహి స్తున్న మనగ్రామం సహజ ఉత్పత్తుల కేంద్రాన్ని శుక్రవారం మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు సందర్శించారు. స్వదేశీ ఉత్పత్తులను అందుబాటులోకి తీసుకువచ్చి సహజసిద్ధమైన సేంద్రీయ వ్యవసాయ పద్ధతులతో పండించిన ఉత్పత్తులతో తయారైన వంటకాలను అందిస్తున్న ముప్వా రామకృష్ణ, మాధవిలత కుటుంబ సభ్యుల అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వంటకాలవైపు ఆకర్షితులయ్యేలా ప్రజల్లో చైతన్యం తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. మనగ్రామం కేంద్రం ద్వారా ఆర్గానిక్ ఉత్పత్తులను అందిస్తున్నారని కొన్ని పత్రికల్లో చదివి తెలుసుకుని ఈ కేంద్రాన్ని సందర్శించాలనే కోరిక కలిగిందన్నారు. ఆర్గానిక్ ఉత్పత్తులను మనం ప్రోత్సహించాలన్నారు.

ఎస్ఆర్ఎంలో సైన్స్ అకాడమీ వార్షిక సదస్సులు

- ఐఐటీ, ఐఐఎస్సీల నుంచి పెద్ద సంఖ్యలో ప్రతినిధులు

విశాలాంధ్ర బ్యూరో-అమరావతి: ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో శుక్రవారం ఉదయం ఇండియన్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ 88వ వార్షిక సదస్సులు ప్రారంభమయ్యాయి. ఏపీజే అబ్దుల్ కలామ్ ఆడిటోరియంలో అకాడమీ ప్రెసిడెంట్ ఆచార్య ఉమేష్ వాగ్మారే జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సులను ప్రారంభించారు. అనంతరం జరిగిన సదస్సులో వాగ్మారే అకాడమీ లక్ష్యాలు, ప్రగతిని వివరించారు. సైన్స్ అండ్ టెక్నాలజీ పురోగతి ప్రచారం కోసం అకాడమీ పరంగా జరుగుతున్న కృషిని వివరించారు. అనంతరం అకాడమీలో సభ్యత్వం తీసుకున్న ప్రతినిధులను ప్రకటించారు. వార్షిక సదస్సులకు ఆతిథ్యం ఇస్తున్న ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ప్రెసిడెంట్ డాక్టర్ సత్యనారాయణన్ మాట్లాడుతూ... 88వ వార్షిక సదస్సుల నిర్వహణకు అవకాశం ఇవ్వడం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు. బోధన, పరిశోధనలకు ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ పెద్దపీట వేస్తుందన్నారు. వైస్‌ఛాన్సలర్ ఆచార్య మనోజ్ కే అరోరా మాట్లాడుతూ... దేశ వ్యాప్తంగా ఐఐటీ, ఐఐఎస్సీలతో పాటు ప్రతిష్ఠాత్మక విద్యా, పరిశోధన సంస్థల నుంచి పెద్ద మొత్తంలో ప్రతినిధులు హాజరు కావడం విశేషమన్నారు. మూడు రోజుల పాటు జరిగే సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని అకాడమీ కార్యదర్శి రెనీ మోజస్ కోరారు. ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ప్రో వైస్ ఛాన్సలర్ ఆచార్య డి.నారాయణరావు మాట్లాడుతూ... పరిశోధనలతోనే సంపద సృష్టి జరుగుతుందన్నారు. శాస్త్ర సాంకేతిక ప్రదర్శనల ఏర్పాటుకు చొరవ చూపిన ఇస్రో, డీఏఈలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. అనంతరం అతిథులకు జ్ఞాపికలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో అకాడమీ కోశాధికారి ప్రొఫెసర్ రఘునాథన్, కార్యదర్శి ప్రొఫెసర్ విజయమోహన్ పిళ్లై, సదస్సుల కన్వీనర్ రంజిత్ థాపా పాల్గొన్నారు.

అబ్బుర పరుస్తున్న ఇస్రో, డీఏఈ వైజ్ఞానిక ప్రదర్శనలు

ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో ఇస్రో, కేంద్ర అణు ఇంధనశాఖలు ఏర్పాటు చేసిన మెగా శాస్త్ర సాంకేతిక ప్రదర్శనలు విద్యార్థులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. గురు, శుక్ర వారాల్లో సుమారు 8వేల మంది విద్యార్థులు ఎగ్జిబిషన్లను సందర్శించారు.

ప్రకటన

నా క్లయింటు ఎన్.టి.ఆర్ జిల్లా, రోకళ్ళపాలెం, డోరునెం. 24-28-4/6/ఎ కాపురస్తులు శ్రీ **కొలుసు కృష్ణకుమారి భర్త కొలుసు వెంకట అర్జున్ కుమార్** గారు, విజయవాడ ఇస్లామ్ పేట, గులామ్ మొహిద్దీన్ వీధి, డోరునెం. 11-64-18రు కాపురస్తులు బోడసింగు గోపాలరావు గారి కుమారుడు బోడసింగు శివనారాయణ గారికి చెందిన ఈ దిగువ షెడ్యూలు అస్థిని కొనదలచి కొంత పైకము బయనాగా చెల్లించియున్నారు. ఈ దిగువ షెడ్యూలు ఆస్థిని నామిశెట్టి భాగ్యలక్ష్మిగారి పేరుతో వారి తల్లిగారైన దోనేపూడి దయామణి గారు **ది.29-6-2002**వతేదీన దఖలు దస్తావేజును వ్రాయించి, సదరు దస్తావేజును విజయవాడ జిల్లా రిజిస్ట్రారు వారి ఆఫీసులో1వ పుస్తకం, **దస్తావేజు నెం. 4647/2002**రుగా రిజిస్ట్రేషన్ చేసి, **నామిశెట్టి భాగ్యలక్ష్మి** గారు **ది.25-12-2003**వ తేదీన ఇంటస్టేట్ గా మరణించిన తరువాత వారి భర్త, ఇద్దరు పిల్లలు వారసులు మేమే అని వేరెవ్వరు లేరని తెలుపుతూ **1. నామిశెట్టి దుర్గారావు, 2నామిశెట్టి రాజేంద్రప్రసాద్, 3.కోరాడ ప్రవీణ** గార్లు జాయింటుగా స్వాధీనవరచుకొని వారి సంపూర్ణ స్వాధీన హక్కుభుక్తములతో అనుభవిస్తూ **నామిశెట్టి దుర్గారావు, నామిశెట్టి రాజేంద్రప్రసాద్, కోరాడ ప్రవీణ** వారలు విజయవాడ ఇస్లామ్ పేట, కాపురస్తులు బోడసింగు శివనారాయణ గారికి విక్రయించి వారి పేరున విజయవాడ సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో విక్రయ **దస్తావేజునెం. 7655/2015**రుగా రిజిష్టరు చేయించారని తెలియచేయుచున్నారు. కనుక ఈ దిగువ షెడ్యూలు ఆస్థిపై ఎవరికైనను ఏవిధములైన చెల్లదను అభ్యంతరములు ,కోర్టు జప్తులు, ఇంజంక్షన్లు, భాగలబ తగాయిదాలు వగైరాలు ఏదేని యున్నచో ఈ ప్రకటన తేదీ నుండి 7 రోజుల లోపల ఈ దిగువ అడ్రస్సునకు రిజిష్టరు పోస్టు తిరుగు టపా ద్వారా పంపవలసినది. లేనిచో అభ్యంతరములు లేవని ఎంచి నా క్లయింటు పైన తెలిపిన వారికి పూర్తి క్రయ ధనమును చెల్లించుట కొరకు ఏదైని బ్యాంకులో ఋణమును పొంది సదరు ఋణమును పైన తెలిపిన వారికి చెల్లించి వారిచే సంబంధింత రిజిష్టారు వారి ఆఫీసులో క్రమమైన విక్రయదస్తావేజును రిజిస్టర్ చేయించుకొన గలరు. తదుపరి వచ్చుక్లయిములు అభ్యంతర ములు నా క్లయింటుకు ఏవిధముగాను బైండుచేయజాలవు. యన్.టి. జిల్లా, విజయవాడ రాజరాజేశ్వరిపేటలో యున్నట్టి ఆస్తికి విజయవాడ విలేజిఫోర్షన్ తాలూకు రిసర్వేనెం. 78/ఎ3, మున్సిపల్ వార్డునెం. 14, ప్రస్తుత మున్సిపల్ వార్డునెం. 8, పాత అసెస్మెంటు నెం. 116613/4, న్యూఅసెస్మెంటు నెం. 74963, డోరునెం. 19-13/2-2రు దాఖలా స్థిరాస్తికి **హద్దులు: తూర్పు :** డ్రైనేజి వెంబడి మున్సిపల్ రోడ్డు **దక్షిణం:** సందు దాని హద్దు **పడమర:** మేము యితరులకు విక్రయించిన ఆస్తి కొంత, లుద్మాన్ గారి అస్తి కొంత **ఉత్తరం:** రోడ్డు

పై నాలుగు హద్దుల మధ్య చ.గ.స్థిరాస్తి నివేశన స్థలము అందలి రేకుల ఇల్లు అందలి యావత్తు యాజమెంటు హక్కులతో

నాగవరపు ఉమా మహేష్, అడ్వకేట్
నీయర్ గ్రేవై హుటల్, విజయవాడ - 520010
ఫోన్ నెం. 9703362109

మృతుని కుటుంబానికి 'వర్ల' ఆర్థిక సాయం

విశాలాంధ్ర-పెదపారుపూడి : మండలంలోని పాములపాడు గ్రామంలో దాసరి అప్పారావు 82 సంవత్సరములు మృతి చెందిన విషయం తెలుసుకున్న పామర్రు నియోజకవర్గ ఇన్చార్జి వర్ల కుమార్ రాజా శుక్రవారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఆ కుటుంబానికి తన వంతు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి, ప్రధాన కార్యదర్శి మసిముక్కు రాంబాబు, మాజీ ఎంపీపీ కాజా విజయలక్ష్మి, మాజీ నీటి సంఘం అధ్యక్షుడు గుండపనేని శ్రీనివాసరావు, గ్రామస్తులు రాజబోయిన వెంకట్రావు, గోగం రామారావు, దాసరి రాజ్యలక్ష్మి, నీలపాల పరుశురామయ్య, ఉమ్మడి సుబ్రహ్మణ్యేశ్వర రావు, నరదల శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం మండలంలోని యలమర్రు గ్రామంలో రెండవ రోజు ప్రభుత్వానికి వ్యతిరేకంగా బాదుడే, బాదుడు నిరసన కార్యక్రమం నిర్వహించారు.

గణపతికి వెండి తొడుగులు బహూకరణ

విశాలాంధ్ర-కూచిపూడి :మొవ్వ మండలంలోని కూచిపూడిలో కల శ్రీ గంగా బాలా త్రిపుర సుందరి సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలోని క్షిప్ర గణపతికి శుక్రవారం దాతలు పెదపూడి గ్రామానికి చెందిన బోడెనపల్లి రామచంద్రరావు, ప్రసూనారాణి దంపతులు రూ.2.50లక్షల విలువ గల 3.50 కిలోలకు పైగా గల వెండి తొడుగులను అందజేశారు. ఆలయ ధర్మకర్తల మండలి కార్యదర్శి భాగవతుల బాలకృష్ణ ప్రసాద్, సహాయ కార్యదర్శి భాగవతుల శరత్ చంద్రల సమక్షంలో అర్చకులు పెనుమూడి బాబురావుకు అందజేశారు. వీరి వితరణను ధర్మకర్తల మండలి సభ్యులు అభినందించారు.

రామలింగేశ్వర స్వామి ఆలయంలో సత్యనారాయణ స్వామి వ్రతాలు

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలం కూచిపూడిలో శ్రీ గంగా బాలా త్రిపుర సుందరి సమేత శ్రీ రామలింగేశ్వరస్వామి దేవాలయల ప్రాంగణంలో శుక్రవారం సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహించారు. ఆ దేవాలయ ధర్మకర్తల మండలి ఆధ్వర్యంలో తొలిసారిగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. కార్తీక మాస శుద్ధ ఏకాదశి నాడు నిర్వహించిన కార్యక్రమంలో పలువురు దంపతులు పాల్గొన్నారు. అదేవిధంగా దేవాలయ ప్రాంగణంలో శ్రీ దాసాంజనేయ స్వామి సన్నిధిలో ఏకాహం నిర్వహించారు. సత్యనారాయణ స్వామి వ్రతాలను చింతలపాటి రామకృష్ణ కొనసాగించగా ధర్మకర్తల మండలి సభ్యులు పర్యవేక్షించారు.

పాలీక్యాబ్ గ్రీన్ వైర్ తాజా టీవీసీ విడుదల

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): సుప్రసిద్ధ ఎలక్ట్రికల్ గూడ్స్ కంపెనీ, పాలీక్యాబ్ ఇండియా లిమిటెడ్ (పీఐఎల్) ఇప్పుడు దేశంలో కేబుల్స్ మరియు వైర్స్ ల్యాండ్‌స్కేప్‌ను సమూలంగా మార్చడానికి సిద్ధం కావడంతో పాటుగా తమ తాజా టెలివిజన్ కమర్షియల్ ను విడుదల చేసింది. దీనిద్వారా ప్రతి ఒక్కరి భద్రత, సంక్షేమం కోసం తమ పాలీక్యాబ్ గ్రీన్ వైర్ వినియోగాన్ని ప్రచారం చేస్తుంది. ఎక్స్‌ట్రా సేఫ్ వైర్ అంటే ఎక్స్‌ట్రా సేఫ్ డ్రీమ్స్ అంటూ చేస్తోన్న పాలీక్యాబ్ ప్రచారం వినూత్నంగా ఉండటంతో పాటుగా నేటి తరపు వినియోగదారులకు వైర్లు, కేబుల్స్ యొక్క విలువ ప్రతిపాదనలను గురించి తెలుపుతుంది. దానితో పాటుగా ఈ ఉత్పత్తుల ప్రయోజనాలనూ వివరిస్తుంది. ఈ ప్రచారం ద్వారా వైర్ల నాణ్యత పట్ల ప్రజలు మరింత అప్రమత్తతతో వ్యవహరించాల్సిందిగా చెబుతూనే అత్యంత శక్తివంతమైన మానవ కథలను ప్రదర్శిస్తోందని పాలీక్యాబ్ ఇండియా లిమిటెడ్ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్, అధ్యక్షులు నీలేష్ మలానీ పేర్కొన్నారు.

గురుకుల పాఠశాలలో నైపుణ్యంతో కూడిన విద్యాబోధన చేయాలి

– గురుకుల విద్యాలయాల కార్యదర్శి ఆర్.పావనమూర్తి

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : గురుకుల పాఠశాలలో విద్యార్థులకు నైపుణ్యంతో కూడిన విద్యాబోధన చేయాలని గురుకుల విద్యాలయాల కార్యదర్శి ఆర్.పావనమూర్తి అన్నారు. ఎ.కొండూరు మండలంలోని కృష్ణారావు పాలెం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పాఠశాలను ఆంధ్రప్రదేశ్ సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాలయాల కార్యదర్శి ఆర్.పావనమూర్తి శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు ఆయా పాఠ్యాంశాలపై అవగాహన, సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థుల వసతి గృహాన్ని, భోజనశాలను పరిశీలించి అనంతరం ఆయన మాట్లాడుతూ సిబ్బందికి పలు సూచనలు, సలహాలు చేశారు. భోదనలో ఉపాధ్యాయులు విద్యార్థులను భాగస్వాములను చేయాలన్నారు. విద్యార్థుల సామర్థ్యాలను మెరుగుపరిచేందుకు ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు కృషి చేయాలన్నారు. విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న అన్ని సదుపాయాలను అందుతున్నది లేనిది ఆరాతీశారు. మరోసారి పాఠశాలను తనిఖీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఉపకార్యదర్శి జి.యోగేశ్వరరావు, పాఠశాల ప్రిన్సిపల్ టి.రాజేంద్రప్రసాద్, వైస్ ప్రిన్సిపల్ వి.శివనారాయణ, పీడీ రత్నకిశోర్, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

స్వామి వారి ఆలయంలో బహిరంగ వేలం పాటల నిర్వహణ

విశాలాంధ్ర-గంపలగూడెం : ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన నెమలి వేణుగోపాల స్వామి వారి దేవాలయంలో శుక్రవారం నాడు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ కే శాంతి, ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కావూరి శశిరేఖ, గన్నవరం డివిజన్ దేవాదాయ శాఖ తనిఖీ అధికారి ఏ శ్రీనివాస్ ఆధ్వర్యంలో దేవస్థానముకు చెందిన పలు ఐటమ్స్ కు టెండర్ కం బహిరంగ వేలం పాటలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు నూకల నాగ లక్ష్మణ్ రావు, కూరాకుల వెంకటకృష్ణ, కే వెంకటకృష్ణ, తోటకూర వీరప్రసాద్, వేలం పాట దారులు పాల్గొన్నారు.

గిరిజన కుటుంబాలకు ఇళ్ల నిర్మాణానికి ఆర్థిక సాయం

జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : పద్మావతిఘాట్ సమీపంలోని లోతట్టు ప్రాంతంలో నివాసితులను కృష్ణానది వరద కారణంగా తరలించిన గిరిజన కుటుంబాలకు గిరిజన సంక్షేమ శాఖ ద్వారా గృహాల మంజూరుకు కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. పద్మావతి ఘాట్ సమీపంలో గతంలో కృష్ణానది ఇసుక తిన్నెలపై తాత్కాలిక నివాసం ఏర్పాటు చేసుకుని నివాసం ఉంటున్న యానాది కుటుంబాలకు చెందిన గిరిజనులు శుక్రవారం కలెక్టర్ క్యాంప్ కార్యాయలం వద్ద కలెక్టర్‌ను కలిశారు. జిల్లా కలెక్టర్‌ను కలిసేందుకు క్యాంప్ కార్యాలయంపు గేటు ముందుగల ఫుట్‌పాత్‌పై వేచివున్న గిరిజన కుటుంబాలను చూసిన కలెక్టర్ తన వాహనాన్ని ఆపి వారిని దగ్గరకు పిలిచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కృష్ణానది నుండి ఖాళీ చేయించిన తమకు గిరిజన సంక్షేమ శాఖ ద్వారా ఆర్థిక సహాయం అందించి శాశ్వత గృహాలను నిర్మించుకునేందుకు సహాయం చేయాలని వారు కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో కృష్ణానదీ ఇసుక తిన్నెలపై 46 మంది యానాది, ఇతర కుటుంబాలకు చెందిన వారు తాత్కాలిక నివాసం ఏర్పాటు చేసుకుని జీవించేవారన్నారు. అప్పట్లో వరదల కారణంగా వీరికి పక్కా గృహాలను మంజూరు చేసి నదీ గర్భం నుండి ఖాళీ చేయించడం జరిగిందన్నారు. గృహాలను నిర్మించే వరకు పద్మావతి ఘాట్ సమీపంలో తాత్కాలిక నివాసం ఉండేవరన్నారు. 10 గృహాల వారికి గిరిజన సంక్షేమ శాఖ ఆర్థిక సహాయం అందించడంతో శాశ్వత గృహాలు నిర్మించుకుని ఆయా గృహాల్లో నివాసం ఉంటున్నారన్నారు. మిగిలిన వారిని స్థానిక ఇబ్బందుల దృష్ట్యా అక్కడ నుండి తరలించి శాశ్వత పునరావాసం ఏర్పాటు చేసుకునేవరకు 10 గృహాల్లో సర్దుబాటు చేసుకుని నివాసం ఉంటున్నారన్నారు. ప్రస్తుతం అక్కడ నుండి కూడా ఖాళీ చేయాల్సిన పరిస్థితులు వచ్చినందున మిగిలిన వారు కూడా గిరిజన సంక్షేమ శాఖ నుండి నిధులు మంజూరు చేసి శాశ్వత గృహాలు నిర్మించుకునేలా సహాయం చేయాలని తన దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. మిగిలిన 36 మందిలో గిరిజన కుటుంబాలతో పాటు ఇతర కులాలకు చెందిన వారు కూడా ఉన్నారన్నారు. గిరిజన కుటుంబాలకు గిరిజన సంక్షేమ శాఖ అధికారులతో సంప్రదించి తగు సహాయం అందించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

10న యూత్ ఫెస్టివల్

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : ఈ నెల 10వ తేదీన ఎన్టీఆర్ జిల్లా యువజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో యూత్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు యువజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యనిర్వాహణాధికారి యు.శ్రీనివాసరావు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల 1వ తేదీ నాటికి 15ఏళ్లు పూర్తిఅయ్యి 29 ఏళ్లు నిండని ఎన్టీఆర్ జిల్లా స్థానికత గల యువతకు స్థానిక దుర్గాపురంలోని ప్రభుత్వ సంగీత నృత్య కళాశాలలో యూత్ ఫెస్టివల్‌లో కర్నాటిక్ అండ్ హిందుస్తాన్ క్లాసికల్ ఓకల్, క్లాసికల్ నృత్యం(కూచిపూడి, భరత నాట్యం, కథక్, మణిపూరి, ఒడిస్సా), క్లాసికల్ ఇన్స్ట్రుమెంట్స్(వీణ, సితార, తబలా, మృదంగం, గిటార్, ఫ్లూట్, హార్మోనియం), వన్ యాక్ట్‌ప్లే, ఎలక్యూషన్, ఫోక్ సాంగ్,(గ్రూప్), ఫోక్ డాన్సు(గ్రూప్) అంశాల్లో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. వీటితో పాటు ఎలక్యూషన్, క్విజ్, మోడరన్ సాంగ్(సోలో), మోడరన్ డాన్స్(సోలో), మేజిక్, మిమిక్రీ, మోనోయాక్షన్, వెంట్రీలాక్విజం, వయోలిన్, పెయింటింగ్, ఫ్యాన్సీ డ్రస్, గ్రూప్ డిస్కషన్స్, సాహస కృత్యాలు, ఆర్టిసాన్స్ ఇవన్నీ తెలుగులో మాత్రమే ప్రదర్శించాలని తెలిపారు. ఈ పోటీలు జిల్లా, రాష్ట్ర స్థాయికి మాత్రమే పరిమితమని తెలిపారు.

ఆశక్తి కలిగి ఆయా పోటీల్లో పాల్గొనేవారు ఈనెల 8వ తేదీలోగా తమ పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. ఇతర వివరాలకు ఫోన్ నెంబర్ 8886611786, 0866 3500681లో కార్యాలయ పని వేళల్లో సంప్రదించాలని తెలిపారు.

'బాదుడే బాదుడు' కు తరలి వెళ్లిన తెలుగు తమ్ముళ్లు

విశాలాంధ్ర - పెనుగంచిప్రోలు : పెనుగంచిప్రోలు మండలం నుండి శుక్రవారం టీ డి పి మండల అధ్యక్షులు చింతల. సీతారామయ్య. ఆధ్వర్యంలో జగ్గయ్యపేట లో జరుగు "బాదుడే బాదుడు " కార్యక్రమంలో పాల్గొనే అందుకు తెలుగు తమ్ముళ్లు తరలి వేలారు..తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు "బాదుడే బాదుడు" కార్యక్రమంలో పాల్గొనేందుకు విజయవాడ నుండి రోడ్డు మార్గం ద్వారా జగ్గయ్యపేట నియోజకవర్గం కు వస్తున్న సందర్భంగా జగ్గయ్యపేట నియోజకవర్గం పసుపు మయంగా మారిపోఇం ధి. రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలపై మోపుతున్న అధిక భారాలను వివరించేందుకు విచ్చేస్తున్న మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబునాయుడుకు స్వాగతం పలికెందుకు తిరుపతమ్మ అమ్మ వారి ఆలయం వద్ద మండల పార్టీ అధ్యక్షుడు చింతల. సీతారామయ్య ఆధ్వర్యంలో స్వాగతం పలికేందుకు జగ్గయ్యపేట కు తరలి వేళారు. ఈ కార్యక్రమంలో తిరుపతమ్మ ఆలయ మాజీ చై ర్మాన్లు నూతలపాటి. కేశవరావు. లగడ్డపాటి. వెంకటేశ్వర రావు. కర్ల. వెంకట నారాయణ. రైతు సంఘం నాయకులు కర్ల. నాగేశ్వర రావు.కాకాని. నారాయణ.కొత్త పల్లి. సతీష్ కుమార్. గజ్జి. కృష్ణ మూర్తి. కొలిపాక. బ్రహ్మం. నాగేశ్వర రావు.మాదినేని. వెం కట్రావు. శివా. ఎస్ఆ కె. అ జాద్. ఎస్ కె. నాగుల మేర. రప్పి. నలపు నేని. కొండ. జె. సుదీర్ బాబు. ముళ్లపాటి. రాము. చుంచు. రమేష్ బాబు.ముళ్లగిరి. రాంబాబు. కనపర్తి. శ్రీను. లగడ్డ పాటి. ప్రవీణ్. ఎస్ కె. జానీ. సుభానీ. తదితరులు పాల్గొన్నారు.

దివిసీమలో వెల్లి విరిసిన ఆధ్యాత్మిక శోభ

విశాలాంధ్ర-అవనిగడ్డ : కార్తీక మాసంలో శుద్ధ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని దివిసీమలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. దివిసీమలోని పలు శివాలయాలు శుక్రవారం భక్తులతో కిటకిటలాడాయి. స్థానిక శ్రీలక్ష్మి నారాయణస్వామి ఆలయం లో స్వామి వారికి తెల్లవారుజామున పంచామృతాలతో అభిషేకాలు జరిగాయి. ఆలయ ధర్మకర్త పోతురాజు భాస్కరరావు రెడ్రౌతు రామ్మోహన్ రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాల్లో స్వామివారిని చందనంతో వైభవంగా అలంకరించారు. ఆగమ పండితులుదీవి రఘునాథ చార్యులు, పార్థు,వెంకట రామా శ్రీనివాస్ పర్యవేక్షణలో స్వామి వారికి లక్ష తులసి దళాలతో అర్చనలు నిర్వహించగా, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అలాగే సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు, పూజలు నిర్వహించారు. దాదాపు 250 మంది దంపతులు పాల్గొనగా దీవి నరసింహమూర్తి వ్రతాలు జరిపారు. ధర్మ కర్త, భాస్కర రావు దంపతులు వ్రతాలు చేసేవారికి ఉచితంగా పూజా ద్రవ్యములు అందించారు. అర్చక స్వాములు దీవి అప్పలాచార్యులు, పాంచజన్య కుమార్, వేణుగోపాలాచార్యులు వికనసాచార్యులు ధన్వంతరి ఆచార్యులు శ్రీనివాసాచార్యులు తదితరులు అర్చనలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి పి సీతారామయ్య ఏర్పాట్లను పర్యవేక్షించారు.

ఘనంగా వేద ఫ్యాషన్స్ వార్షికోత్సవం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): కొనుగోలుదారులకు వేద ఫ్యాషన్స్ చిరునామాగా ఉందని ఎమ్మెల్యేలు వెలంపల్లి శ్రీనివాస్, మల్లాది విష్ణు అన్నారు. ఎంజీ రోడ్డులోని అమరావతి ఫంక్షన్ హాల్‌లో శుక్రువారం సాయంత్రం వేదఫ్యాషన్స్ రెండో వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ముఖ్యఅతిధులుగా మాజీ మంత్రి, పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాస్, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వారు మాట్లాడుతూ వస్త్ర ప్రేమికులకు తక్కువ ధరలో నాణ్యమైన వస్త్రాలను దేవ ఫ్యాషన్స్ నిర్వాహకులు అందుబాటులోకి తెచ్చారని తెలిపారు. ఏడాది వస్త్ర ప్రేమికుల మది దోచేలా అన్ని రకాల దుస్తులు ఇక్కడ ఉన్నాయన్నారు. సమ్మకమైన, నాణ్యమైన వస్త్రాలకు చిరునామా వేద ఫ్యాషన్స్ అని తెలిపారు. సంప్రదాయ వస్త్రాలతో పాటు యువత మెచ్చిన దుస్తులు అందబాటులోకి తెచ్చారన్నారు. ప్రజాశీస్సులతో విజయవంతంగా షోరూమ్ నడుపుతున్న నిర్వహకులను అభినందించారు. వేద ఫ్యాషన్స్ ఫౌండర్ ఛైర్మన్ కందుకూరి నాగరాజు మాట్లాడుతూ ప్రజలు పెట్టుకున్న నమ్మకమే మా విజయానికి కారణమన్నారు. ఈ కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కొనకళ్ల విద్యాధరరావు, డాక్టర్ తిరువీధి వేణుగోపాల్, ప్రముఖ కంపెనీ ఎగ్జిక్యూటివ్‌లు, డిస్టిబ్యూటర్లు, డీలర్లు, కొనుగోలు దారులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని నిర్లక్ష్యం చేస్తున్న పాలకులు

విశాలాంధ్ర-వీరులపాడు: గ్రామాల్లో క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు గుర్తించి ఆయా సమస్యలను అధికారుల వద్దకు తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి డివి కృష్ణ వీరులపాడు మండల సిపిఎం నాయకులు, కార్యకర్తలకు సూచించారు.వీరులపాడు మండలం కేంద్రంలో లాల్ అహ్మద్ అధ్యక్షతన సిపిఎం పార్టీ మండల స్థాయి సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిపిఎం జిల్లా కార్యదర్శి డివి కృష్ణ మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రాష్ట్ర అభివృద్ధిని నిర్లక్ష్యం చేస్తూ ప్రజల్ని గందరగోళం చేస్తున్నాయని,రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం సహకరించకపోయిన రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ పరిశ్రమలను ప్రైవేటు సంస్థలను కారుచౌకగా అమ్ముతుంటే ప్రైవేటీకరణను నివారించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం చెందినదని అన్నారు.రైతులకు నష్టదాయకమైన కరెంటు మీటర్ విధానాన్ని రాష్ట్ర ప్రజలందరూ వ్యతిరేకిస్తుంటే బలవంతంగా కరెంటు మీటర్లు పెట్టి రైతులపై భారాలు మోపటానికి వైసిపి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని తక్షణమే వ్యవసాయ మోటార్లకు వినియోగించే విద్యుత్తును కరెంటు మీటర్ల విధానాన్ని విరమించాలని కోరారు. కేంద్రంలో పరిపాలిస్తున్న బిజెపి ప్రభుత్వం గవర్నర్ ను అడ్డం పెట్టుకొని రాష్ట్రాలపై పెత్తనం చేయడానికి పూనుకుందని,వెంటనే కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చి గవర్నర్ల వ్యవస్థ వ్యతిరేకంగా వైసీపీ కలిసి రావాలని ఈ సందర్భంగా డివి కృష్ణ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి చాట్ల రవి,సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట కళ్యాణ్, సిపిఎం సీనియర్ నాయకులు వట్టి కొండ పార్థసారథి,కే పిచ్చేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే గొంతులు కోస్తారా...!

జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి నాయకులు అమ్మిశెట్టి వాసు

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం వ్యవహరిస్తున్నా ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తూ ప్రజా సమస్యల పరిష్కరించాలని గొంతు ఎత్తి ప్రశ్నిస్తున్న వారి గొంతులను తెగకోయటానికి కుట్రలు చేస్తున్నారని వారి ఆటలను కొనసాగనియమని జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి నాయకులు అమ్మిశెట్టి వాసు హెచ్చరించారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌పై రెక్కి నిర్వహించి హత్య చేయటానికి కుట్రలు చేయటాన్ని నిరసిస్తూ శుక్రవారం ధర్నాచౌక్ వద్ద జనసేన పార్టీ నాయకులు వాసు అధ్వర్యంలో నిరసన కార్యాక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు వర్గాల కోసం మా నాయకుడు పోరాటం చేస్తూంటే ఆయన్ని మట్టు పెట్టాలని రెక్కు నిర్వహిస్తారా అని ప్రశ్నించారు.ప్రజాస్వామ్యంలో ఎవరు గొంతు ఎత్తితే వాళ్ల గొంతులు కోసేస్తున్నారు. జగన్ ప్రభుత్వ అవినీతి పాలన గురించి అడుగుతుంటే మా నాయకుల ఇల్లు ముట్టడిస్తున్నారు అక్రమ అరెస్టులు చేస్తున్నారన్నారు. మహిళలకి, యువతకు, పెద్దవాళ్ళకి, పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఎవ్వరికీ రక్షణ లేదు అన్నారు.రైతులు పడుతున్న అవస్థలు చూసి పవన్ కళ్యాణ్ తన సొంత నిధులు 30 కోట్లు అర్థిక సహాయం చేశారు.దానిని కుడా విమర్శలు చేస్తున్నారన్నారు. ప్రభుత్వం చేయవలసిన దానిని తమ అధినేత సొంతంగా చేస్తూంటే చూడలేక కడప రాజకీయం చేస్తున్నారన్నారు. పవన్ కళ్యాణ్ జోలికి వేస్తే చూస్తూ ఊరుకోము. అన్ని పార్టీలలో కార్యకర్తలు వుంటారు కానీ మాపార్టీలో జనసైనికులు వుంటారు సరిహద్దులలో సైనికుల వలె పోరాటం చేస్తారన్నారు.పవన్ కళ్యాణ్ మీద రెక్కీ నిర్వహిస్తారా అని ప్రశ్నించారు. తక్షణం మా నాయకుడికి కేంద్రం జెడ్ ప్లస్ రక్షణ కల్పించాలన్నారు. వీరికి సంఘీభావం తెలపటానికి విజయవాడ నగర అధ్యక్షులు పోతిన మహేష్ మాట్లాడుతూ విశాఖపట్నంలో పవన్ కళ్యాణ్ మీద దాడి చేసి 3 రోజులు బయటకి రాకుండా చేసి నియంత్రణ ప్రజాస్వామ్య దాడిగా వర్ణిస్తున్నామన్నారు. హైదరాబాద్ లో పవన్ మీద రెక్కీ నిర్వహించిన వాహనం మీద రెడ్డి కార్పొరేషన్ ఛైర్మన్ అని బోర్డ్ వుంది ఆ కార్పొరేషన్ చైర్మన్ మీ వైసిపి నాయకుడిధి కాదా అని ప్రశ్నించారు.దీనిపై రాష్ట్ర డీజీపీ మాట్లాడలేదు ఇదంతా తాడేపల్లి పాలస్ నుండి జరగలేదు అని చెప్పే ధైర్యం ఉందా అన్నారు.పవన్ మీద దాడి జరిగితే వైసీపీ నేతల రాతలు మారిపోతాయి. పదవి కోసం సొంత కుటుంబ సభ్యులే వివేకాను హత్య చేయించారు. కుర్చీ కోసం రాజకీయాలు చేస్తున్నారు. 250 కోట్లు సుపారి ఇచ్చి పవన్ కళ్యాణ్ హత్యకు పన్నాగం చేస్తున్నారు. పవన్ మీద దాడి చేస్తే వైసిపి నాయకులు తలలు లేచిపోతాయి అని హెచ్చరిస్తున్నా అన్నారు.ఈ కార్యక్రమానికి జన సేన నాయకులు సోమిశెట్టి రాధ, దోమకొండ అశోక్, పాలంకి రామారావు,అక్కల గాంధీ చింతల లక్ష్మి,బోలిసెట్టి తేజ, తోట శ్రీను, సాయినాథ్,సాడిసెట్టి కృష్ణ ప్రసాద్, సత్యనారాయణ, నజీబ్,జగడం శ్రీనివాసరావు సోమనాథం,మన్నుల రాజేష్, పోతిరెడ్డి అనిత, వద్దే నాగేశ్వరావు,మరిదు శివరామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఆటో కార్మికునికి ఎమ్మెల్యే గద్దె ఆర్థికసాయం

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : ఆటో కార్మికుని స్వయం ఉపాధి నిమిత్తం స్థానిక ఎమ్మెల్యే గద్దె రామ మోహన్‌రావు అశోక్ నగర్ లోని తూర్పు నియోజక వర్గం టీడీపీ కార్యాలయంఓ శుక్రవారం రూ.30వేలు ఆర్థిక సహా యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 19వ డివిజన్ పకీరు గూడెంకు చెందిన విన్నకోట చిట్టిబాబు కరోనా సమయంలో కిరాయిలు లేక ఆటో ఫైనాన్స్ కట్టలేక తీవ్రంగా ఇబ్బంది పడ్డారన్నారు. పూర్తిగా ఉపాది కోల్పోయి ఫైనాన్స్ కట్టలేని విషయం తన దృష్టికి రావటంతో ఫైనాన్స్ కంపెకి చెల్లించాల్సి డబ్బును చెల్లించి ఆటోను అప్పగించటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జాస్తి సాంబశివరావు, నాయకులు కే.శ్రీనివాస్, వేదవ్యాస్, సంజయ్, కోటేశ్వరరావు, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ ఆధ్వర్యంలో అన్నదానం

ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల సందర్భంగా తూర్పు నియోజక వర్గం ఎమ్మెల్యే గద్దె రామమోహన్‌రావు ఆధ్వర్యంలో 14వ డివిజన్ అంబేద్కర్ నగర్‌లో శుక్రవారం మొబైల్ క్యాంటీన్ ద్వారా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గుళ్ళపల్లి రంగారావు, లలిత కుమారిల జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు ఆర్థిక సహాయంతో అన్నధాన కార్యక్రమాన్ని నిర్వహించటం అభినందనీయమన్నారు. అవకాశం ఉన్న ప్రతి ఒక్కరూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ డివిజన్ అధ్యక్షులు కిషోర్, కార్పొరేటర్ ప్రసాద్; మాజీ కార్పొరేటర్ చెన్నుపాటి గాంధీ, నాయకులు కర్నా కోటేశ్వరరావు పాల్గొన్నారు.

పరిటాల వద్ద చంద్రబాబుకు టీడీపీ శ్రేణుల ఘన స్వాగతం

విశాలాంధ్ర- కంచికచర్ల : టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు కంచికచర్ల మండలం పరిటాల వద్ద తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. నందిగామ, జగ్గయ్యపేట పట్టణాలలో తెలుగుదేశం పార్టీ నిర్వహించే బాదుడే బాదుడు కార్యక్రమానికి విజయవాడ నుంచి రోడ్డు మార్గాన వస్తున్న చంద్రబాబుకు నందిగామ మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు జాతీయ రహదారిపై పరిటాల ఆంజనేయ స్వామి విగ్రహం వద్ద ఎదురేగి స్వాగతం పలికారు. ఆయన కారులోనే ఉండి నేతలు, కార్యకర్తలకు అభివాదం చేశారు. చంద్రబాబు కు స్వాగతం పలికేందుకు కంచికచర్ల వీరులపాడు మండలాల టీడీపీ నేతలు, శ్రేణులు మధ్యాహ్నాం రెండు గంటలకే వందల సంఖ్యలో ఆంజనేయ స్వామి విగ్రహం వద్దకు చేరుకున్నారు. ఆయన రాక కోసం గంటకు పైగా వేచి చూశారు. మధ్యాహ్నాం మూడు గంటల ప్రాంతంలో ఆంజనేయస్వామి విగ్రహం వద్దకు వచ్చిన చంద్రబాబుకు టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంతో జై చంద్రబాబు, జై తెలుగుదేశం అంటూ నినాదాలు చేశారు. కారులో నుండి కార్యకర్తలకు అభివాదం చేస్తున్న చంద్రబాబుకు తంగరాల సౌమ్య పుష్పగుచ్ఛం అందించి నియోజకవర్గంలోకి స్వాగతం పలికారు. బాబుకు పలువులు శాలువాలు కప్పారు. మోటార్ సైకిల్ ర్యాలీతో కార్యకర్తలు ఉత్సాహంగా నందిగామ కు తరలి వెళ్లారు. పేరకలపాడు అడ్డరోడ్డు వద్ద దేశం పార్టీ కార్యకర్తలు చంద్రబాబుకు అభివాదం చేశారు. కంచికచర్ల మండలం పెండ్యాల గ్రామం నుండి షేక్ షబ్బీర్, అలీ పాష, దిలావర్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించి చంద్రబాబుకు ఘన స్వాగతం పలికారు. చంద్రబాబు బాదుడే బాదుడు కార్యక్రమానికి వస్తుండటంతో తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఉత్సాహంతో బైకులకు జెండాలు కట్టి, తెలుగుదేశం జిందాబాద్ చంద్రబాబు జిందాబాద్ అంటూ రోడ్లపై రావడం విశేషం. చంద్రబాబు నాయుడు పరిటాల రాగానే కాన్వాయ్ దగ్గరికి కార్యకర్తలు నినాదాలు చేస్తూ అభిమానంతో దూసుకు వెళ్లారు. చంద్రబాబుకు స్వాగతం పలికేందుకు వచ్చిన వారిలో పలువురు జనసేన జెండాలతో కూడా కనిపించడం విశేషం.

పవన్ కళ్యాణ్ ఇంటి మీద దాడికి నిరసన తెలిపిన జన సైనికులు

విశాలాంధ్ర - పెనుగంచిప్రోలు : పవన్ కళ్యాణ్ ఇంటి పై దాడి కి పెనుగంచిప్రోలులోని జనసెన జెండా దిమ్మె వద్ద నిరసన తెలియజేసి న జన సై నికులు.ఈ సందర్భంగా జన సే న మండల అధ్యక్షులు. వి.తునికి పాటి. శివా మాట్లాడు తూ పవన్ కళ్యాణ్ కి రాష్ట్రంలో ఉన్న ప్రతి జనసైనికుడు వీర మహిళలు అండ దండగా ఉంటామని అవసరమైతే ఆయన ప్రాణానికి జనసైనికులు ప్రాణం అడ్డుగా ఉండి కాపాడుకుంటామని ప్రాణ త్యాగానికైనా సిద్ధమని రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం జెడ్ ప్లస్ క్యాటగిరి రక్షణను పవన్ కళ్యాణ్ కి కల్పించాలని డిమాండ్ చేశా రు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు,తన్నీరు గోపినాథ్,వైఎస్ఆర్ మాస్టర్,బలుగురి సాగర్ ప్రధాన కార్యదర్శి,దుడ్ల వినయ్,కుభగిరి గోపి,నాగరాజు,నవీన్,సైదులు,సుంకర నాగరాజు,ఉపేంద్ర,ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఈబీ అధికారులపై దాడికి యత్నం

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: విస్సన్నపేట మండలంలో ఎస్ఈబీ అధికారులపై దాడికి ప్రయత్నించిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. విస్సన్నపేట, తిరువూరు, మైలవరం మండలాలకు చెందిన స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అధికారులు మండలంలోని తాతకుంట్ల తండా, చంద్రుపట్ల తండా గ్రామాల్లో నాటుసారా తయారీ తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో సారా తయారీకి పాల్పడుతున్న తాతకుంట్ల తండాకు చెందిన బాణావతు సతీష్‌ను అదుపులోకి తీసుకునే ప్రయత్నం చేయగా అధికారులపై దాడికి ప్రయత్నించారు. దీంతో ఎస్ఐ అనిల్‌కుమార్, మరో కానిస్టేబుల్ స్వల్పంగా గాయపడ్డారు. ఎట్టకేలకు నిందితుడిని అదుపులోకి తీసుకుని, విస్సన్నపేట పోలీసులకు అప్పగించే ప్రయత్నం చేయగా, మరోమారు తప్పించుకునే ప్రయత్నం చేశాడు. విధులకు ఆటంకం కలిగించారనే నేరంపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

భక్తిశ్రద్ధలతో లక్ష దీపోత్సవం



విశాలాంధ్ర-విజయవాడ : రామకష్టాపురం కోడూరు రాజు వీధిలో శుక్రవారం శివపార్వతీ భక్త బృందం వ్యవస్థాపకులు కళ్ళేపల్లి పార్వతీ మధుసూధనరాజు ఆధ్వర్యంలో లక్ష దీపోత్సవం కనుల పండువగా జరిగింది. పెద్ద సంఖ్యలో మహిళలు లక్ష దీపోత్సవంలో పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు చేసి దీపాలను వెలిగించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే మల్లాది విష్ణు ముఖ్య అతిధిగా పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఏటా లోకకళ్యాణార్థం లక్షదీపోత్సవం నిర్వహిస్తున్న శివపార్వతీ భక్త బృందం వ్యవస్థాపకులు కళ్ళేపల్లి పార్వతి సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బీ జానారెడ్డి, అజిత్‌సింగ్‌నగర్ సీఐ ఎస్‌వీవీ లక్ష్మీనారాయణ, కృష్ణయ్య పాల్గొని పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అర్చకులు లక్కంరాజు శ్రీనివాస్ పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. కార్యక్రమాలను భక్తబృందం సభ్యులు పార్వతి, దివ్య,చంటి, రామతులసి, లక్ష్మీ, తులసి కె మధుసూధనరాజు తదితరులు పర్యవేక్షించారు.